RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 265 ISSUE NO : 265 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, ఏప్రిల్, 18, 2026 Saturday, April, 18, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ బిల్లుకు బ్రేక్

### లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు



న్యూఢిల్లీ,ఏప్రిల్,17: కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి లోక్‌సభలో ఊహించని, భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు శుక్రవారం సభలో వీగిపోయింది. లోక్‌సభ స్థానాలను పెంచడంతో పాటు, చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రతిపాదించిన ఈ బిల్లు, అవసరమైన మూడిం ట రెండొంతుల మెజారి టీని సాధించడంలో విఫలమైంది. రెండు రోజుల పాటు జరిగిన వాడీవేడి చర్చఅనంతరం జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు,వ్యతిరేకంగా 230 ఓట్లు పోల య్యాయి. సాధారణ మెజారిటీ లభించినప్పటికీ,రాజ్యాంగ సవరణ కు తప్పనిసరి అయిన ప్రత్యేక మెజారిటీని పొందలేకపోవ డంతో బిల్లుఓటమి పాలైంది. ఈబిల్లు ద్వారా లోక్‌సభలోని ప్రస్తుత 543 స్థానాలను 850కిపెంచాలని, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేశాక ఈ పెంపును అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.



### 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ

## చేపట్టండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ, ఏప్రిల్17: 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించా లని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమ ంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొ నుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం అని తెలిపారు.



### మనస్సాక్షిగా మహిళా బిల్లుకు

## మద్దతు ఇవ్వండి

**మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం**

**మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం : మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్17 : పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పిం చడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నా రు.



### కాళేశ్వరం ప్రాజెక్ట్

## పునరుద్ధరణ

### బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేం దుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది.


### 2023లోనే ఆమోదించిన బిల్లును

## అమలు చేయండి



- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రా హుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు

న్యూఢిల్లీ,ఏప్రిల్17 : ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు.ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేంఎలాంటి అభ్యం తరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు.




### రెండోరోజూ నల్లదుస్తులతో..

## డిఎంకె సభ్యులు

### ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం

న్యూఢిల్లీ, ఏప్రిల్17 :మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతి పక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వే షన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు.



### సిగాచీ బాధితులను నట్టేట

## ముంచారు

### కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం మరోమారు మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థత ను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శిం చారు. నాడు కోటి రూపాయల సాయ ం అంటూ సిగాచి బాధితులను నమ్మ బలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపిం చుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవ డం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శిం చారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమా దంలో 54 మంది అమాయక కార్మి కులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితు ల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.

### నేషనల్ బ్రాండ్ గా..

## రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయ యవనికపై ఉవ్వెత్తున ఎగసిన కెరటం రేవంత్ రెడ్డి.

ఇప్పుడు ఆ కెరటం కేవలం గండిపేట పరిధిలోనే ఆగకుండా, యమునా తీరం వరకు తన ప్రభావాన్ని చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఒక 'నేషనల్ బ్రాండ్'గా అవతరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు కాదు.. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించే వ్యూహకర్తగా అవతరిస్తున్నారు. ఆయన అడుగులు, ఆయన వ్యాఖ్యలు, ఆయన ప్రతిపాదనలు ఇవన్నీ ఇప్పుడు నేరుగా జాతీయ రాజకీయ చర్చను ప్రభావితం చేస్తున్నాయి. గత రెండేళ్లలో ఆయన ప్రదర్శించిన దూకుడు, వాక్చాతుర్యం, ఆలోచనలో స్పష్టత, నాయకత్వ శైలి, రాజకీయ టైమింగ్ అన్నీ కలిసి అయ్యి ఆయనను కాంగ్రెస్‌లో మాస్టర్ మైండ్‌గా నిలబెట్టాయి.

# రాష్ట్రపతి నిలయంలో ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం

### - విద్యార్థుల్లో చారిత్రక అంశాలపై అవగాహన



**సికింద్రాబాద్, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** :బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురాతన వారసత్వ సంరక్షణ, చారిత్రక ప్రాముఖ్యత గల కట్టడాల పరిరక్షణ, భవిష్యత్ తరాలకు సాంస్కృతిక సంపదను అందించాల్సిన అవసరంపై ఈ సందర్భంగా నిపుణులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం ద్వారా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కాకుండా, సంబంధిత విభాగాల మధ్య సమన్వయం అవసరాన్ని కూడా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది కళాశాల విద్యార్థులు, ముఖ్యంగా హిస్టరీ, ఆర్కిటెక్చర్ విభాగాలకు చెందిన వారు, హెరిటేజ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్తలు, చరిత్రకారులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సాలార్ జంగ్ మ్యూజియం క్యూయరేటర్ జ్యోతి రాయ్, రాష్ట్రపతి నిలయం మేనేజర్ కె. రజినీ ప్రియ, పురావస్తు శాస్త్రవేత్త, స్థపతి, చరిత్రకారుడు శివనాగిరెడ్డి, చరిత్ర కారిణి అనురాధా నాయక్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సీనియర్ పురావస్తు శాస్త్రవేత్త రోహిణి పాండే అంబేద్కర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ నాగిరెడ్డి మాట్లాడుతూ వారసత్వం అనేది మానవ చరిత్రకు జీవంత సాక్ష్యమని, దానిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చారిత్రక కట్టడాల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ అనురాధ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ తో పాటు సికింద్రాబాద్, బొల్లారం ప్రాంతాల చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. బ్రిటిష్ కాలం నుంచి రాష్ట్రపతి నిలయం అభివృద్ధి చెందిన విధానాన్ని వివరించి దాని పరిపాలనా, సాంస్కృతిక విలువలను వెల్లడించారు. డాక్టర్ రోహిణి పాండే అంబేద్కర్ మాట్లాడుతూ పురాతన స్మారక చిహ్నాల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్యానెల్ చర్చ కూడా నిర్వహించగా, జ్యోతి రాయ్, ఇతర అధ్యాపకులు పాల్గొని ఆధునిక సమాజంలో వారసత్వ పరిరక్షణ ప్రాముఖ్యతపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని వారసత్వ ప్రదేశాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.

చివరగా రాష్ట్రపతి నిలయం ప్రాంగణంలో హెరిటేజ్ వాక్ నిర్వహించి పాల్గొన్న వారికి చారిత్రక అనుభవాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు, సాధారణ ప్రజలు పాల్గొని వారసత్వ పరిరక్షణపై పెరుగుతున్న చైతన్యాన్ని ప్రతిబింబించారు.

### వారసత్వ పరిరక్షణపై ప్యానెల్ చర్చ... నిపుణుల కీలక సూచనలు

ప్రపంచ వారసత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వారసత్వ పరిరక్షణపై ప్రత్యేక ప్యానెల్ చర్చ జరిగింది. ఈ చర్చలో సాలార్ జంగ్ మ్యూజియం క్యూయరేటర్ జ్యోతి రాయ్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ డెక్కన్ స్టడీస్ సెంటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ. సుభాష్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి వంశీధర్, ఐసిఎఫ్ఏఐ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం రామ్ కిరణ్ పాల్గొన్నారు. ప్యానెల్ సభ్యులుఆధునిక సమాజంలో "లివింగ్ హెరిటేజ్" ప్రాముఖ్యత, వారసత్వ ప్రదేశాలపై సహజ విపత్తులు, ఘర్షణలు కలిగించే ప్రభావం, సంరక్షణలో ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. అలాగే వారసత్వ సంపదను రక్షించడానికి సమగ్ర ప్రణాళికలు, వ్యూహాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ చర్చ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు వారసత్వ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఈ రంగంలో మరింత చురుకుగా పాల్గొనేందుకు ప్రేరణ పొందారు.



# ఎల్ఎన్ఐపీఈ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

### - క్రీడాకారులకు సువర్ణావకాశం




**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** : భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎల్ఎన్ఐపిఈ) 2026-27విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి డాక్టర్ దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలప్రకారం, ఎల్ఎన్ఐపీఈలో డిప్లొమా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా, బీపీఎడ్, ఎంపీఎడ్, స్పోర్ట్స్ సైన్సెస్, యోగా, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ వంటి పలు కోర్సుల్లో ప్రవేశాలు కల్పించబడనున్నాయన్నా రు. ఇందులో ముఖ్యంగా డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (డీఎస్ సీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (పిజిడిఎస్ సీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫిట్‌నెస్ మేనేజ్‌మెంట్ (బిజీడిఎఫ్ఎం), బాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బిపి ఈడి.), మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎంపీఈడీ), ఎంఎస్సీ (స్పోర్ట్స్ సైన్సెస్), ఎంఎ (యోగా), ఎంఎస్ఎం (స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత, ప్రవేశ విధానం, ఇతర పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో క్రీడలపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయి శిక్షణ పొందాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

# సిసిఆర్‌సి కార్డు ఉన్నా 'అన్నదాతా సుఖీభవ'కు దూరం

బూర్జ : కౌలు రైతులను అన్నదాతా-సుఖీభవ పథకానికి ప్రభుత్వం దూరం చేసింది. ప్రస్తుతం పంట సాగు హక్కుదా రుల పత్రం (సిసిఆర్‌సి కార్డు) ఉన్న వారు, గతంలో రైతు భరోసా అందుకున్న వారు సైతం ఇప్పుడు ప్రభుత్వ సాయానికి నోచుకోలేకపో తున్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసినా ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం వారిని పరిగణనలోకి తీసుకోలేదు. కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాలేదనే సాకుతో వారికి ఈ పథకాన్ని వర్తింపజేయడం లేదు. కౌలు కార్డులు దక్కినా, దాని ఫలితం మాత్రం కౌలు రైతులు పొందలేకపోతున్నారు. విత్తనాల పంపిణీ దాదాపు పూర్తయిన తర్వాత కార్డులు ఇవ్వడం వల్ల ప్రయోజ నం లేకుండా పోతోంది. బ్యాంకు రుణాలూ దక్కడం లేదు. భూ యజమానులు అప్పటికే ఆ భూమిపై రుణం తీసుకోవడంతో కౌలు రైతులకు బ్యాంకర్లు రుణం మంజూరు చేయడం లేదు. సర్వే నంబర్లు ఆధారంగా 2,86,383 మందికి, భూ సమగ్రసర్వే జరిగిన చోట ల్యాండ్ పార్శిల్ మ్యాప్ ఆధారంగా 1,72, 604 మందికి అందించింది. కౌలు రైతులను గుర్తించి సిసిఆర్ సి కార్డుల జారీని సులభతరం చేస్తామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన పంట సాగు హక్కుదారుల చట్టం-2019నే యథాతథంగా అమలు చేసింది. దీంతో, భూ యజమానుల దయాదాక్షిణ్యంపైనే కార్డుల జారీ ప్రక్రియ సాగుతోంది.

# జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కేసులు మల్కాజిగిరి కోర్టుకు మార్చాలి...

### - జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ, న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్

**జవహర్ నగర్, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** :జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే క్రిమినల్ కేసులను మేడ్చల్ కోర్టు బదులు సమీపంలోని మల్కాజిగిరి జిల్లా కోర్టుకు మార్చాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ, న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్ కోరారు. ఈ మేరకు జవహర్ నగర్ ఇన్ స్పెక్టర్ సైదులుకు వినతిపత్రం సమర్పించారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థ ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జవహర్‌నగర్ ప్రాంతం పరిపాలనపరంగా కాప్రా మండల పరిధిలోకి వస్తుండగా, సివిల్, ఫ్యామిలీ కేసులు మల్కాజిగిరి కోర్టు పరిధిలోనే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. అయితే క్రిమినల్ కేసులను మాత్రం దూరంలో ఉన్న మేడ్చల్ కోర్టుకు కేటాయించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత జిల్లాలు, మండలాలు విస్తరించినట్లే న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల పరిధుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కోర్టు పరిధిలో మార్పులు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రతి సంవత్సరం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సుమారు 1500 నుంచి 2000 వరకు కేసులు నమోదవుతున్నాయని, ఒక్కో కేసులో పలువురు సాక్షులు ఉండటంతో వారిని మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లడం కష్టసాధ్యమ వుతుందన్నారు. మేడ్చల్ కోర్టు జవహర్‌నగర్ నుంచి 30 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటం వల్ల సాక్షులు, ఫిర్యాదుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మేడ్చల్ కోర్టుకు వెళ్లేందుకు ప్రత్యక్ష బస్సు సౌకర్యం లేకపోవడం, రెండు, మూడు బస్సులు మారాల్సి రావడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని, దీంతో వారెంట్లు జారీ కావడం, కేసులు డిస్మిస్ అవుతున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతాలు అల్వాల్, కుషాయిగూడ, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండగా, వాటికి సంబంధించిన కేసులు మల్కాజిగిరి కోర్టులోనే విచారణ జరిగేదని గుర్తుచేశారు. అప్పట్లో కోర్టు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలకు సౌకర్యంగా



ఉండేదని చెప్పారు. ప్రస్తుతం జవహర్‌నగర్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్కాజిగిరి కోర్టుకు ఈ పోలీస్ స్టేషన్ పరిధిని మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారులతో చర్చించి న్యాయవ్యవస్థకు నివేదిక ఇవ్వాలని కోరారు.

# నల్ల రిబ్బన్లతో ప్రభుత్వ ఉద్యోగుల మహా నిరసన...

### - డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయా ప్రాంగణంలో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగులు నల్ల రిబ్బన్లతో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో మహా నిరసన ప్రదర్శన చేపట్టి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇదే సమయంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా నిరసనలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్, మేడ్చల్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వినోద్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం




ఏర్పడి 29 నెలలు గడిచినా తమ సమస్యల పరిష్కారంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హామీలు ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యంగా చూస్తుందని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంపై ఉద్యోగుల్లో నమ్మకం దెబ్బతిన్నదని పేర్కొన్నారు. మే నెల నుంచి ఇకపై ఉపేక్ష ఉండదని, తమ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో 52 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు, హెల్త్ స్కీమ్ తక్షణ ప్రారంభం, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు, పెండింగ్ డీఏల విడుదల ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా లా ఆఫీసర్ చంద్రవతికి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించి మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని ఉద్యోగ సంఘాల నాయకులు తుద హెచ్చరిక జారీ చేశారు. ఈ నిరసనలో పలు ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలి

### - దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం





**ఘట్‌కేసర్, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** : ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దయారాకుంటలలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను మరింత వేగవంతం చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందితో పాటు ప్రజలకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దాయారకుంట ప్రాంతాలలో ప్రజలకు దోమల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుండి లార్వా దశ వరకు దోమగా ఎలా మారుతుందో మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ సహాయంతో వివరించారు. ఏంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు సూచనలు అందించారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు వంటి వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, మున్సిపల్ అధికారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని, దోమల రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఈ-ఎస్‌డబ్ల్యుఎం శ్రీనివాస్, ఏఈ బి చంద్రశేఖర్, ఎస్ఎస్ఈఎస్, డబ్ల్యూఈఎస్, ఏంటమాలజీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**ఉప్పల్ , ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** : తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో టీజీఈ జేఏసీ ప్రతినిధులు జిల్లా అధికారులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి టిజిఆర్ఎస్ఏ ప్రధాన కార్యదర్శి బిక్షం నేతృత్వం వహించగా, టిజిటిఏ సెక్రటరీ జనరల్‌తో పాటు ఉప్పల్ తహశీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీపీయుఎస్ ప్రతినిధులు, పెన్షనర్ సంఘాల నాయకులు, అలాగే వివిధ జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువ చ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**కుషాయిగూడ, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ)** : కుషాయిగూడలోని పోచమ్మ దేవాలయం ప్రాంగణం శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులతో కళకళలాడింది. మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ప్రముఖ బోర్వెల్ రిగ్ సంస్థ 'ఇనాం డ్రిల్లింగ్' యజమాని కె. కార్తీక్ ముఖ్య అతిథిగాహాజరై, చిత్తుల శ్రీధర్, అమర శ్రీనివాస్ గుప్తాతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. మారుతి మిత్ర మండలి సభ్యులు ప్రతి నెలా అమావాస్య సందర్భంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలునిర్వహించ డం అభినందనీయమని భక్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మారుతి మిత్ర మండలి అధ్యక్షుడు గురుమంచి అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి వరుగంటి హనుమంతు, కోశాధికారి మచ్చ బాబుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీతారాం రెడ్డి, సింగిరెడ్డి వెంకటరెడ్డి, గుంటి ఆంజనేయులు యాదవ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది. అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు. డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద,మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సము ద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూ నే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమ నిపలువురు పేర్కొంటున్నారు. ఫలితంగా భారత ఆర్థిక ముఖ చిత్రంపూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందినదేశంలాకాకుండా..అభివృద్ధి చెందిన దేశంగా రూపాం తరంచెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశా ల కు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

## గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు కాపాడితే రూ.25 వేల బహుమతి...

### - రోడ్డు భద్రతపై మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు




**హైదరాబాద్ (నాగోల్), ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ.25 వేల పారితోషకం అందజేస్తున్నట్లు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. నాగోల్‌లోని ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న నిర్లక్ష్యాలు, పొరపాట్ల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేక మంది ప్రాణాలు కోల్పోవడమే కాకుండా జీవితాంతం అచేతనంగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని మంత్రి స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు..



ఈ సందర్భంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ప్రతి వారం ఒక అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ వారం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, రెవెన్యూ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజూ దేశ వ్యాప్తంగా 400 నుంచి 500 వరకు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పో తున్నారని, ప్రమాదాలకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్" గా గుర్తించి అక్కడ నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్కూల్ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించి, వారి ద్వారా తల్లిద ండ్రులకు తెలియ జేస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## పేదలకు అండగా వాసవి మిత్ర మండలి సేవలు

### - అన్నప్రసాదం, వృద్ధులకు పింఛన్ల పంపిణీ





**కాప్రా, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** సమాజ సేవలో వాసవి మిత్రమండలి మరోసారి తమ సేవాభావాన్ని చాటుకుంది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మానవత్వాన్ని ప్రతిబింబిస్తూ పేద వృద్ధులకు ఆర్థిక సహాయం అందించారు. మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మలకు ప్రతి నెల రూ.1000 చొప్పున పెన్షన్ల కింద నగదును అందజేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్న మిత్రమండలి సభ్యులకు వృద్ధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్రమండలి అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శిగంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్త, చెన్న చక్రపాణి గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్త, అమర కృష్ణ గుప్త, చందా సంతోష్ గుప్తతో పాటు కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా వాసవి మిత్రమండలి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.



## కాప్రా ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఘనంగా ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు





**కాప్రా, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** కాప్రా ఎంపీయూపీఎస్ హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు వంగేటి రాంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి ప్రసన్న కుమారి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయుల బోధనలను జీవితంలో అమలు చేసి మంచి పౌరులుగా ఎదగాలని, తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని కోరుకున్నారు. ఏడవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను పంచుకుంటూ, మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వీడ్కోలు సభ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల స్థాయి పట్టాలు (సర్టిఫికెట్లు) అందజేసి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, రమ, బాలరాజు, రాఘవేందర్ గౌడ్, వేణు మాధవ్, దయానంద్, ఆరోగ్య కార్యకర్తలు ప్రసన్న, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కొత్త జడ్జీల బాధ్యతల స్వీకారం





**కుషాయిగూడ, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** మేడ్చల్, మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు బాధ్యతలు స్వీకరించారు. హానరబుల్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా రాచపూడి శ్రీదేవి, అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా కె. ఉమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోర్టు వ్యవహారాలు సమర్థవంతంగా సాగేందుకు తాము సహకారం అందిస్తామని బార్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్, ఎన్. నరేందర్, నరేష్, శోభా రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో భారీ రియల్ ఎస్టేట్ మోసం బట్టబయలు... ముగ్గురు అరెస్ట్



**కీసర, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలో ఉన్న ఓ ప్లాట్ విషయంలో భారీ స్థాయి రియల్ ఎస్టేట్ మోసం కేసును పోలీసులు వెలుగులోకి తెచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్లాట్ నెం.235 (సర్వే నంబర్లు 263/పార్ట్ అండ్ 264, విస్తీర్ణం 200 చదరపు గజాలు) అసలు యజమాని గంగాధర వీరయ్య కాగా, ఆయన తన కూతురు లీలావతికి గిఫ్ట్ డీడ్ ఇచ్చారు. అనంతరం లీలావతి 2022 మార్చి 29న గంగి మల్లేష్‌కు ఆ స్థలాన్ని విక్రయించగా ఆయన కాంపౌండ్ వాల్ నిర్మించి స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ స్థలంపై బెదిరింపు కాల్స్ రావడంతో గంగి మల్లేష్ కీసర పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి (ఎ1) అసలు డాక్యుమెంట్లు దొరకడంతో తన సహచరులు గుడిబాటి రమేష్ రెడ్డి (ఎ3), తుమ్మల మధుకర్ రెడ్డి (ఎ4)లతో కలిసి కుట్ర పన్ని, అసలు యజమాని స్థానంలో మరో వ్యక్తి నచ్చు రామస్వామి (ఎ2)ను చూపిస్తూ 2004లో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించారు. తదుపరి ఆ నకిలీ పత్రాల ఆధారంగా పలువురికి భూమిని విక్రయిస్తూ భారీగా డబ్బులు సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఎ1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, ఎ3 గుడిబాటి రమేష్ రెడ్డి, ఎ4 తుమ్మల మధుకర్ రెడ్డి లను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. మిగతా నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. భూములు కొనుగోలు చేసే ముందు అసలు పత్రాలను పూర్తిగా పరిశీలించాలని, పాత రిజిస్ట్రేషన్లు, యజమాని వివరాలను ధృవీకరించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**కాప్రా, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిజిఆర్ఎస్ఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి కాశీరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. వచ్చే జూన్ రెండు నాటికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పిఆర్ సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా ఉద్యోగ ఉద్యోగులకు హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు, పెన్షనర్లకు హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. గత సాధారణ ఎన్నికల కంటే ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ కు బదులు ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే చెల్లించాలని, 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నాయ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ , మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, చక్రధర్, జిపిఓలు సురేష్, స్వామి, సంతోష్ చాంద్ పాల్గొన్నారు.




## ఏపీలో భారీగా ఫుల్లరిన్ నిక్షేపాలు

కడప: రాయలసీమను రతనాలసీమ గా పేర్కొంటారు. ఖనిజ సంపదకు పెట్టింది పేరు కూడా. అందుకే ఖనిజాల కాణాచి అంటారు. చిత్తూరు, కర్నూలు,కడప, అనంతపురం జిల్లాల్లో ఖనిజ నిక్షేపాలు అధికం. రాయలసీమలో దొరికే ఖనిజ నిక్షేపాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని.. ఇది అత్యంత విలువ చేసే గని అని అమెరికా పరిశోధనల్లో తేలినట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలోని మంగంపేట బెరైటీస్ గనుల్లో అరుదైన ఫుల్లరిన్ ఖనిజా నిక్షేపాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు సమాచారం. నానో టెక్నాలజీకి కీలకమైన ఫుల్లరిన్ వెలికి తీస్తే దేశ భవిష్యత్తే మారిపో తుంది. ప్రస్తుతం దీనిపైనే పెద్ద చర్చ నడుస్తోంది.

సుమారు 18సం వత్సరాల కిందట మంగంపేటగనుల్లో భారీగా ఫుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటినుంచి లోతైన అధ్యయనం కొనసా గుతోంది. ఫుల్లరిన్ అనేది కార్బన్ మిళితమైన ఓ పదార్థం. గోళ, స్థూపాకార ఆకృతుల్లో ఉండే ఖనిజం. అయితే ఇది ఉక్కు కంటే దృఢత్వంలో 2005 రెట్లు ఎక్కువ. పది రెట్లు తేలికైంది కూడా. అ ందుకే అమెరికాలోతైన పరిశోధనలు చేపట్టింది. మిగతా దేశాలు సైతం ఇప్పుడు అదే పనిలో ఉన్నాయి. మంగంపేట బెరైటీస్ గని పరిసరాల్లో మొత్తం 156 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నమూనాలు సేకరించిపరీక్షించారు.

# తన కోపమే తన గుండెకు శత్రువు



తరచుగా కోపం తెచ్చుకునేవారికి గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. మితిమీరిన కోపం, తీవ్రమైన ఆవేశం.. గుండె ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందట. కోపంలో గట్టిగా అరవడం వల్ల.. ఆ తర్వాతి రెండు గంటల్లో హార్ట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం దాదాపు 5 రెట్లు ఎక్కువగా ఉంటుందట. యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. ఎలాంటి హృదయ సంబంధ సమస్యలు లేకపోయినా.. తరచుగా కోపం వచ్చేవారిని గుండెపోటు ఇట్టే పలకరిస్తుందట. ఇందుకు గల కారణాలను పరిశోధకులు వివరిస్తున్నారు. కోపంలో ఉన్నప్పుడు శరీరం 'ఫైట్ ఆర్ ఫ్లయిట్' మోడ్‌లోకి వెళ్తుంది. దీనివల్ల అకస్మాత్తుగా రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ధమనులపై ఒత్తిడిని పెంచి, గుండెపోటుకు దారితీస్తుంది. అంతేకాకుండా కోపం వచ్చినప్పుడు శరీరంలో అడ్రినలిన్, కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లు ఎక్కువగా విడుదలవుతాయి. ఇవి గుండె కొట్టుకునే వేగాన్ని పెంచుతాయి.

రక్తనాళాలు కుంచించుకుపోయేలా చేస్తాయి. ధమనుల్లో ఇప్పటికే కొవ్వు పేరుకుపోయి ఉంటే.. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎప్పుడూ కోపంతో రగిలిపోయేవారి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులకు కారణం అవుతుంది. ఈ సమస్య నుంచి బయట పడాలంటే.. కోపాన్ని అదుపులో పెట్టుకోవడం చాలాముఖ్యం. నిత్యం యోగా చేయడం వల్ల భావోద్వేగాలపై నియంత్రణ పెరుగుతుంది. వ్యాయామం, కొన్నిరకాల బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. గుండెను దృఢంగా మార్చుకోవచ్చు. కోపం వచ్చిన దీర్ఘంగా శ్వాస తీసుకొని వదిలేస్తే.. మెదడుతోపాటు గుండె కూడా శాంతిస్తుంది.

# సబ్బు నీళ్లతో చెక్



పెరటితోటల్లో పురుగుమందుల వాడకం ఏమాత్రం మంచిదికాదు. ఎందుకంటే, అది మన ఆరోగ్యాన్నే దెబ్బతీస్తుంది. అయితే, మొక్కలకు పట్టిన పురుగులు, నల్లి, తెల్ల దోమల్ని నివారించడంలో సబ్బు నీళ్ల ద్రావణం అద్భుతంగా పనిచేస్తుంది. ఇంట్లోనే తయారుచేసుకునే ఈ ద్రావణం.. తక్కువ ఖర్చుతోపాటు ఎక్కువ ప్రయోజనాలు అందిస్తుంది. ఒక లీటర్ నీటిలో తక్కువ గాఢత కలిగిన డిష్‌వాష్ లిక్విడ్ లేదా బేబీ షాంపూను ఒక టీస్పూన్ తీసుకోవాలి. ఇందులోనే ఒక టీస్పూన్ వేపనూనె లేదా వంట నూనె పోయాలి. దీనివల్ల ద్రావణం మొక్కకు బాగా అంటుకుని ఎక్కువ కాలం పనిచేస్తుంది. ఈ మూడింటినీ మెల్లగా, ఎక్కువ నురగ రాకుండా కలిపి.. ఓ స్ప్రే బాటిల్‌లో నింపుకో వాలి. మొక్కలపై ఈ ద్రావణాన్ని స్ప్రే చేస్తే.. పురుగులు రాకుండా ఉంటాయి. నల్లి, తెల్లదోమలు చనిపోతాయి. అయితే, ఉదయం, సాయంత్రం వేళల్లోనే ఈ ద్రావణాన్ని స్ప్రే చేయాలి. ఎండలో స్ప్రే చేస్తే.. ఆకులు వాడిపోయే అవకాశం ఉంటుంది. పురుగులు ఎక్కువగా దాక్కుని ఉండే ఆకుల కిందిభాగంలో ద్రావణం ఎక్కువ స్ప్రే చేయాలి. అయితే, బట్టల సబ్బులు, బ్లీచింగ్ ఉండే డిటర్జెంట్లను వాడకపోవడమే మంచిది. అవి మొక్కల చిగుళ్లను దెబ్బతీస్తాయి. టమాటా, వంకాయ వంటి మొక్కలకు ఈరకమైన ద్రావణం బాగా పనిచేస్తుంది. సబ్బు ద్రావణాన్ని స్ప్రే చేసిన కొన్ని గంటల తర్వాతనైనా, లేకుంటే మరుసటి రోజు ఉదయమైనా మొక్కలపై మామూలు నీళ్లు చల్లితే.. సబ్బు అవశేషాలు తొలగిపోతాయి.

# ఇంచు కదలట్లేదా.. ఇలా చేయండి!


మనలో చాలామంది బరువు తగ్గడానికి 'జిమ్'లోచేరి రోజూ గంటల తరబడి ట్రెడ్‌మిల్‌పై పరిగెడతారు. కానీ, వారం తర్వాత వెయింగ్ మెషిన్ ఎక్కితే.. ముల్లు ఇంచు కూడా కదలదు. అప్పుడు కలిగే అసహనం అంతా ఇంతా కాదు. 'ఇంత కష్టపడుతున్నా ఎందుకు తగ్గట్లేదు?' అనే ప్రశ్న నీడలా వెంటాడుతూనే ఉంటుంది. దానికి సమాధానం.. మీ దైనందిన అలవాట్లలోనే దాగి ఉంది. వర్కౌట్ అనేది కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం మీరు చేసే పనులు, తినే ఆహారం మీదే ఆధారపడి ఉంటుంది. అందుకే వర్కౌట్స్‌తోపాటు తప్పనిసరిగా కొన్ని అలవాట్లు పాటించాలి. వాటిల్లో ప్రధానమైంది తిండి. చాలామంది చేసే అతిపెద్ద తప్పు ఏంటంటే.. 'ఈరోజు గంట వర్కౌట్ చేశాను కదా! ఒక బర్గర్ తింటే ఏమవుతుందిలే!' అని అనుకుంటారు. దీన్నే 'రివార్డ్ ఈటింగ్' అని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. దీన్ని మీకు మీరు ఇచ్చుకోవడం ఆపేయకుంటే.. మీరు చేసిన వర్కౌట్‌కి తిన్నదానికి లెక్క కుదరదు. మీరు జిమ్‌లో కరిగించేది 300-400 క్యాలరీలు అయితే ఆ ఒక్క బర్గర్ ద్వారా తీసుకునేది 600-800 క్యాలరీలు. ఫలితంగా మీరు బరువు తగ్గకపోగా మరింత పెరుగుతారు. వర్కౌట్ చేశాం కదా! అని అదనపు ఆహారం తీసుకోవడం మీ ప్రయత్నాన్ని సున్నా చేస్తుంది సుమా! ఇక నిద్ర మరో ముఖ్యమైన ఫ్యాక్టర్. ఇది లేకపోతే మెటబాలిజం డౌన్ అయిపోతుంది. చాలామంది ఫిట్‌నెస్ అంటే కేవలం వ్యాయామం అనుకొని 'రికవరీ'ని మర్చిపోతారు. సరైన నిద్ర లేకపోతే శరీరంలో




'కార్టిసోల్' పెరుగుతుంది. ఇది ఆకలిని పెంచే 'గ్రెలిన్' హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది. ఫలితంగా మీరు చిరుతిళ్లపై పడతారు. రోజుకు కనీసం 7-8 గంటల నిద్ర లేకపోతే మీరు ఎంత వర్కౌట్ చేసినా ప్రయోజనం ఉండదు. మరోవైపు డైటింగ్ పేరుతో పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, కోల్డ్ కాఫీలు తాగేస్తుంటారు కొందరు. ప్యాకేజ్డ్ జ్యూస్‌లలో ఉండే చక్కెర మీకు తెలియకుండానే వందల కొద్దీ క్యాలరీలను శరీరంలోకి పంపిస్తుంది. ఇవి మీకు కడుపు నిండిన భావనను ఇవ్వకపోగా.. బరువును అమాంతం పెంచేస్తాయి. నీళ్లకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదన్న విషయం గ్రహించండి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ. జిమ్‌లో గడిపే ఒక గంట కంటే.. మిగిలిన 23 గంటలు మీరు ఎలా ఉంటున్నారనేదే ఇక్కడ ముఖ్యం. సరైన ఆహారం, తగినంత నిద్ర, మానసిక ప్రశాంతత.. ఈ మూడు తోడైతేనే మీ వర్కౌట్‌కు ఫలితం దక్కుతుంది. మీ బరువూ తగ్గుతుంది.

# జుట్టును కాపాడుకోవాలంటే..

గర్భధారణ మహిళల జీవితంలో అత్యంత కీలకమైంది. ఈ సమయంలో వారి శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయి. ప్రసవం తర్వాత కూడా వాటి ప్రభావం ఉంటుంది. అలాంటి సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. ఇందుకు కారణాలు అనేకం. ముఖ్యంగా, ప్రసవం తర్వాత ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయులు ఒక్కసారిగా పడిపోతాయి. ఫలితంగా జుట్టు రాలిపోతుంది. ఇక మరికొందరిలో పోషకాహార లోపం కూడా కనిపిస్తుంది. ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగడం వల్ల.. డైట్ మొదలుపెడతారు. దీంతో ఐరన్, ప్రోటీన్ వంటి పోషకాలు అందక.. జుట్టు రాలుతుంది. అంతేకాకుండా తల్లిగా బాధ్యతలు పెరగడం, ఒత్తిడి కూడా జుట్టు రాలడానికి కారణం అవుతుంది. బిడ్డను చూసుకోవడం, రాత్రంతా మేల్కొని ఉండటం, శారీరక అలసట.. అన్నీ కలిసి మహిళల్ని మానసికంగా క్షీణింపజేస్తాయి. దీంతో, జుట్టు రాలడం మొదలవుతుంది. ఈ సమస్య నుంచి బయట పడాలంటే.. ముందుగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలి. ప్రసవం



తర్వాత ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఇందుకోసం యోగా, ధ్యానం, వ్యాయామం అలవాటు చేసుకోవాలి. తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతోపాటు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇక జుట్టు సంరక్షణ కోసం సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి. ఇలా, అన్ని చర్యలు తీసుకుంటే.. ప్రసవం తర్వాత జుట్టు రాలకుండా కాపాడుకోవచ్చు.


# మెడికల్ వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమం

ఒంగోలు ప్రకాశం జిల్లా సర్వజన ఆసుపత్రి సమావేశ మందిరములో ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యధికారులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యములో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ పర్యవేక్షణలో ప్రమాద సంకేతములు గల గర్భవతులు మహిళల సంరక్షణలో నర్సులు మరియు మంత్రసా. ప్రసవ సమయంలో మరియు ప్రసవ ప్రక్రియలో మహిళలను పర్యవేక్షించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం. కొత్త మరియు ఆశించే తల్లులకు తమ పిల్లలకు ఎలా ఆహారం ఇవ్వాలి, శ్రద్ధ వహించాలి మరియు స్నానం చేయాలి అని నేర్పించడం. నిమీరు ప్రసవంపై నిపుణుడిగా ఉంటారు మరియు మీ బాధ్యతలు వైవిధ్యంగా ఉండే అవకాశం ఉంది. మీరు: సంతాన తరగతులు, క్లినికల్ పరీక్షలు మరియు స్క్రీనింగ్‌తో సహా పూర్తి జనన పూర్వ సంరక్షణను అందించడంని సంక్లిష్ట అవసరాలు ఉన్న మహిళలను గుర్తించడంని ప్రసవ సమయంలో మరియు ప్రసవ ప్రక్రియలో మహిళలను పర్యవేక్షించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం కొత్త మరియు కాబోయే తల్లులకు తమ పిల్లలకు ఎలా ఆహారం పెట్టాలి, సంరక్షణ చేయాలి మరియు స్నానం చేయించాలి అని నేర్పండి. నిమీరు వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళలతో పని చేస్తుండవచ్చు మరియు మీరు విభిన్న వ్యక్తులతో కమ్యూనికేట్ చేయడానికి తగినంత ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి. కొంతమంది మహిళలు మరియు వారి కుటుంబాలు నిరాశ్రయులై ఉండవచ్చు,




సామాజికంగా బహిష్కరించబడి ఉండవచ్చు, వైకల్యాలు కలిగి ఉండవచ్చు లేదా చాలా చిన్నవారై ఉండవచ్చు. ఇతర క్లయింట్లు కొన్ని సాంస్కృతిక లేదా మతపరమైన నేపథ్యాల నుండి వచ్చినవారు కావచ్చు. నిగర్భధారణ మరియు జననం యొక్క భావోద్వేగ, శారీరక మరియు మానసిక ప్రక్రియలను అర్థం చేసుకోవడం అన్ని మహిళలకూ అవసరం. కొన్నిసార్లు గర్భధారణలు ప్రణాళిక ప్రకారం జరగవు మరియు మీరు ప్రసవం, గర్భస్రావం, గర్భస్రావం, నవజాత శిశు మరణాలు మరియు నవజాత శిశు అసాధారణతలపై మద్దతు మరియు సలహాలను అందించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ, జిల్లా టీ ఓ టీ డాక్టర్ సుజన, డాక్టర్ రవళి, ఎన్ జీ ఓ అర్మాన్ అనుదీప్తి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు పాల్గొన్నారు.

# మంచుకొండల్లో...!



మంచు కొండల్లో విహారం.. మహాద్భుతంగా సాగుతుంది. అందుకే, శీతాకాలం మంచు కురిసేవేళలో.. హిమాలయాల సందర్శన అధికం అవుతుంది. అయితే, కొందరికి చలికాలంలో మంచు పర్వతాలకు వెళ్లడం తీవ్రమైన అనారోగ్యాన్ని కలిగిస్తుంది. అలాంటివారికి 'మార్చి' నెల మరో అవకాశం ఇస్తుంది. వింటర్ వెళ్లిపోయినా.. మార్చిలో మంచుకురిసే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. అక్కడి పర్వత శిఖరాలు ఇప్పటికీ శీతాకాలపు కిరీటాలను ధరించే దర్శనమిస్తాయి.

గుల్మార్గ్ (జమ్మూ కశ్మీర్): భూతల స్వర్గంగా పేరుగాంచిన గుల్మార్గ్.. అద్భుతమైన పర్యాటక కేంద్రం. గుల్మార్గ్ అంటే.. 'పూల దారి' అని అర్థం. వసంతంలో ఈ ప్రాంతం రంగురంగుల పూలతో కంటికి విందు చేస్తుంది. ఇక మార్చిలోనూ మంచు దుప్పటి కప్పుకొని ఒయ్యారాలు పోతుంది. ఎలాంటి అనారోగ్యం కలగకుండా.. మంచులో సందడి చేయాలని అనుకునేవారికి ఇది చక్కని గమ్యస్థానం. వేసవికి ముందే ఇక్కడ వాలిపోతే అద్భుతమైన అనుభూతుల్ని మూటగట్టుకోవచ్చు. మంచుతోపాటు ఇక్కడి విశేషాలు ఎన్నో ఉన్నాయి. ప్రపంచంలోనే రెండవ ఎత్తయిన కేబుల్ కార్ ప్రయాణం.. ఇక్కడే ఉంది. గుల్మార్గ్ గొండోలాలో ప్రయాణిస్తూ.. మంచు పర్వతాల అందాలను వీక్షించవచ్చు. ఇక స్కీయింగ్, స్నోబోర్డింగ్, స్లెడ్జింగ్‌వంటి సాహస క్రీడలకూ ఈప్రాంతం ప్రపంచ ప్రసిద్ధిచెందింది. ఖిలన్‌మార్గ్, ఆల్పాథర్ సరస్సు, డోగ్రా పాలకులు నిర్మించిన శివాలయం, బ్రిటీష్ కాలం నాటి సెయింట్ మేరీ చర్చి.. తప్పకుండా సందర్శించాల్సిన ప్రాంతాలు. స్పితి వ్యాలీ (హిమాచల్ ప్రదేశ్): ప్రకృతి ప్రేమికులతోపాటు సాహస యాత్రికులకూ స్పితి లోయ ఓ కలల ప్రపంచం. సముద్ర మట్టానికి 12,500 అడుగుల ఎత్తులో ఉండే ఈ ప్రాంతాన్ని 'కోల్డ్ డెసర్ట్' అనికూడా పిలుస్తారు. మార్చిలోనూ మంచు దుప్పటి కప్పుకొనే కనిపించే స్పితి వ్యాలీలో.. అడుగడుగునా టిబెటన్ బౌద్ధ సంస్కృతి కనిపిస్తుంది. ఇక్కడికి వస్తే.. మంచులో మునిగిపోవడంతోపాటు వందల ఏళ్ల నాటి పురాతన మఠాలను కూడా సందర్శించవచ్చు. స్పితి లోయలోనే అతిపెద్ద, అత్యంత ప్రసిద్ధ బౌద్ధ మఠం.. కీ మొనాస్టరీ. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం.. చూసేందుకు కోటలా కనిపిస్తుంది. ఇక్కడి కిబ్బర్, కోమిక్ గ్రామాలు.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో నివసించే ప్రాంతాలుగా పేరుగాంచాయి. చంద్రతాల్ సరస్సు, ధంకర్ మఠం, 'హిమాలయాల అజంతా'గా పిలుచుకునే టాబో మొంటిస్సోరిని కూడా చూసి తీరాల్సిందే! ఔలి (ఉత్తరాఖండ్): ఇండియన్ స్విట్జర్లాండ్‌గా పేరుగాంచిన ఔలి.. స్కీయింగ్ ప్రేమికులకు స్వర్గధామమే! ఇక్కడ స్కీయింగ్ చేయడానికి ప్రపంచ నలుమూలల నుంచి ఔత్సాహికులు ఔలిలో వాలిపోతారు. సముద్ర మట్టానికి 2,800 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ప్రదేశం.. అద్భుతమైన హిమాలయ దృశ్యాలకు నిలయం కూడా. ఆసియాలోనే పొడవైన కేబుల్ కార్‌ను ఇక్కడ చూడొచ్చు. జోషీమఠ్ నుండి ఔలి వరకు ఉన్న కేబుల్ కార్ ప్రయాణం.. సుమారు 4 కిలోమీటర్లు సాగుతుంది. కేబుల్ కార్‌లో ప్రయాణిస్తూ, మంచు కొండల అందాలను ఆస్వాదించడం.. మరపురాని మధురానుభూతిని కలిగిస్తుంది. దాంతోపాటు ఔలి సరస్సు, గుర్సో బుగ్యాల్, ఛత్రాకుండ్, జోషీమఠ్‌ను కూడా సందర్శించొచ్చు.

# హైదరాబాదీ రుచులు



'ఆహా ఏమి రుచి' అని లొట్టలేసుకుని తిన్న రోజులు మళ్లీ రావని బాధపడొద్దు. ఖండాంతరాలు దాటినా అమ్మ చేతివంట తిన్నంత కమ్మని రుచులను మైమరచి మళ్లీ తినొచ్చు! దూరదేశాల్లో తెలుగింటి వంట వండుకోవడం కష్టమేమీ కాదు. సంప్రదాయం, రుచి, ఆరోగ్యం కోసం రెడీమిక్స్‌ని రెడీ చేసుకోవడం ఎలాగో 'హైదరాబాదీ రుచులు' ఛానల్‌లో చూపిస్తుంది ఇందిరా ఐరేని. ఆ వీడియోలు చూస్తూ వండుకుంటే సరి. మన సంప్రదాయ రుచులను పరిచయం చేస్తూ, వాటిని కొత్తతరానికి నేర్పిస్తూ సాగిన తన వంటల ప్రయాణం గురించి 'జిందగీ'తో ఇలా పంచుకుంది.. మా అమ్మ వంటలు బాగా చేస్తుంది. ఎవరూ చేయని రకరకాల పదార్థాలు వండేది. ఎగ్ కర్రీ బాగా చేసేది. ఒక ఎగ్ కర్రీలో వేస్తుంది. ఉడికించకుండానే కర్రీలో వేస్తుంది. పోపు వేసి, ఉల్లిపాయలు వేసి, నీళ్లు పోసిన తర్వాత అందులో పచ్చి కోడిగుడ్డును కార్చేది. ఆ కూర రుచి భలేగా ఉండేది. ఇంటికి ఎవరు వచ్చినా.. 'ఏంటిది? ఎలా చేశారు?' అనడిగేవారు. ఆ ఎగ్ కర్రీ నాకు ఇష్టం. అమ్మే నాకు వంటలు చేయడం నేర్పింది. పెళ్లయిన తర్వాతే నేను వంటలు నేర్చుకున్నాను. అమ్మకు ఫోన్ చేసి ఏది.. ఎలా చేయాలని అడిగేదాన్ని. వంటకాన్నిబట్టి ఓ పది నిమిషాలు, అరగంట మాట్లాడుకునేది. హైదరాబాద్ మూసాపేటలో అమ్మ వాళ్లు, మేము పక్కపక్క ఇళ్లల్లోనే ఉండేవాళ్లం. చాలామందికి ఈ రోజుల్లో వంటలు చేయడం రాదు. ఏ వంట చేసుకోవాలన్నా యూట్యూబ్ చూస్తున్నారు. అలాంటి వాళ్లకు నాకు తెలిసినవి చెప్పాలని యూట్యూబ్‌లో 'హైదరాబాదీ రుచులు' ఛానల్ ప్రారంభించాను. తొమ్మిదేళ్ల క్రితం.. ఎవరికీ తెలియని బిళ్లల పులుసు వంటకంతో యూట్యూబ్‌లో వండటం మొదలుపెట్టాను. శనగపిండిని నీళు కలిపి ముద్దగా చేసుకుని ఆవిరితో ఉడికించాలి. ఆ ముద్దను బిళ్లలుగా కట్ చేసుకుని పులుసులో వేసుకోవచ్చు. మా అమ్మ చేసే ఎగ్ కర్రీని 'హైదరాబాదీ ఎగ్ కర్రీ' పేరుతో చేసి అప్‌లోడ్ చేశాను. అంతకుముందు ఆ కర్రీ గురించి నెట్‌లో వెతికినా దొరికేది కాదు. నేను చేసిన తర్వాత నేర్చుకుని చాలామంది ఆ కర్రీని అప్‌లోడ్ చేశారు! ఇలా మొదలైన నా ప్రయాణంలో.. మా అమ్మ చేసే కమ్మని కోడి గుడ్డు కూరలే కాదు. నాకు నచ్చిన, మా వాళ్లు మెచ్చిన వెజ్, నాన్‌వెజ్ కర్రీలెన్నో వండాను. అప్‌లోడ్ చేశాను.

గుర్తింపు.. గౌరవం.. వంటలే!: మా అమ్మమ్మ వాళ్లది నాగ్‌పూర్. కాబట్టి తెలుగు రుచులే కాకుండా నార్త్ ఇండియన్ టేస్ట్ కూడా నాకు అవగాహన ఉంది. నాకు వచ్చినవి, మా అమ్మకు వచ్చినవి అందరికీ చెప్పాలనే కోరిక. యూట్యూబ్ కోసం వండటం వీడియోల్లో చేసినంత సులభంగా ఉండదు. ఒక్కోసారి ఒకేసారి అయిపోతుంది. మరోసారి వండితే కుదురుతుంది. కానీ, కెమెరా ముందుకు పోయాక కుదరదు. ఇలా కెమెరా ఆన్ చేసిన తర్వాత వంటకం కుదిరేదాక మళ్లీమళ్లీ వండాల్సిందే. ఓసారి జిలేబీ కోసం అయిదు సార్లు వండాల్సి వచ్చింది. నూనె సరైన వేడిలో ఉంటేనే జిలేబీ బోలుగా వస్తుంది. ఆ ప్రయత్నంలో సఫలం కావడానికి చాలా కష్టపడ్డాను. ఒక్కోసారి పిండి, అవసరమైన కూరగాయలు అయిపోవచ్చు. అప్పుడు ఇంకో రోజు మళ్లీ చేయాలి. ఇలా జరగడం వల్ల జాగ్రత్తలు కూడా చెప్పే అనుభవం వస్తుంది. ఇన్ని కష్టాలుపడి పద్దెనిమిది వందల వీడియోలు చేశాను. వంటల కోసం నా టైమ్‌ని నేను సరిగా ఉపయోగించుకున్నాను. ఓవైపు ఫార్మాసిస్ట్ ఉద్యోగం చేస్తూనే.. ఈ వంటల ఛానల్‌ను నడిపిస్తున్నాను. రెండు పడవల ప్రయాణమైనా.. నాకు కష్టంగా అనిపించదు. అందరూ మొబైల్ ఫోన్, టీవీలు చూస్తూ కాలక్షేపం చేస్తుంటారు. నా సమయాన్ని వంటలకు కేటాయిస్తాను. ఆదివారాలు, పండుగ సెలవుల్లో పిల్లలతో కలిసి చేస్తాను. వాళ్లూ సహకరిస్తారు. వంట చేయడం, వీడియో తీయడంలో భాగమవుతారు. మా పిల్లల స్నేహితులకు నా యూట్యూబ్ వంటలు తెలుసు. బిర్యానీ బాగా చేస్తానని, దాన్ని తినాలనే ఆశతో వస్తారు. 'ఆంటీ వండినవి మాకూ పంపించరూ!' అని అడుగుతారు. మా ఆఫీస్‌లోనూ.. 'మీ చేతి వంటలు తేవొచ్చు కదా!' అని అడుగుతారు. ఇలా నా సమయం, ఆలోచన, అభిమానం, గుర్తింపు అన్నీ వంటలే!

టేస్టీ మిక్స్ : బ్యాచ్‌లర్స్‌కి, వర్కింగ్ ఉమెన్‌కి, విదేశాల్లో ఉండేవాళ్లకు ఉపయోగపడే వంటలే నా ఛానల్‌లో ఎక్కువగా ఉన్నాయి. రెడీ మిక్స్ వంటకాలు ఎక్కువగా చేశాను. పట్టణాల్లో, విదేశాల్లో చదువులు, ఉద్యోగాలు చేస్తూ ఉండేవాళ్లకు మన వంటకాలు చేసుకోవడానికి సమయమేకాదు.. కావాల్సిన పదార్థాలన్నీ అందుబాటులో ఉండవు. కాబట్టి కష్టం. ఇలాంటి వారి కోసం రెడీమిక్స్ తయారు చేశాను. కిచిడీ, దోశా, ఇడ్లీ, పల్లీ చట్నీ, సాంబార్.. ఇలా మరెన్నో వంటకాల రెడీమిక్స్‌ని ఎలా చేసుకోవాలో వీడియోలు చేశాను. వీటికి విపరీతమైన ఆదరణ వచ్చింది. నా ఛానెల్ పాపులర్ కావడానికి ఇన్‌స్టంట్ వంటకాలే కారణం. ఇడ్లీ పిండి మిగిలిపోతే ఏం చేయాలి? చపాతీ పిండి మిగిలితే ఎలా ఉపయోగించుకోవాలి? ఇలాంటి వీడియోలు ఎక్కువగా చూస్తున్నారు. కరోనా తర్వాత ఆరోగ్యంపట్ల అవగాహన పెరిగింది. డ్రైఫ్రూట్స్‌తో లడ్డూలు, నువ్వుల పచ్చడి, నువ్వుల చారు.. ఇలాంటి వాటికి ఎక్కువ ఆదరణ ఉంది. రుచుల కంటే పోషకాలు అధికంగా అందించే వంటలను ఆదరిస్తున్నారు. నాకు ఇన్‌స్టంట్ రెసిపీస్ చాలా ఇంట్రెస్ట్. నాలాంటి వర్కింగ్ ఉమెన్‌కి అవి ఎంతో ఉపయోగం. ఇప్పుడు అందరూ మిల్లెట్స్ తింటామని అంటున్నారు. మిల్లెట్స్ ఇన్‌స్టంట్స్ రిసిపీస్ తయారు చేద్దామనుకున్నాను. ఆ సందర్భంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)లో 'మిల్లెట్ మాన్యుఫాక్చరింగ్' కోర్స్ చేశాను. మిల్లెట్ రెడీమిక్స్ చేస్తూనే 'హోల్సమ్' కంపెనీ ప్రారంభించాను. తెలంగాణ, అరకులో మిల్లెట్స్ సాగు పద్ధతులు తెలుసుకున్నాను. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన మిల్లెట్స్, పప్పులు, మసాల దినుసులు, గానుగ నూనెలు ఆన్‌లైన్‌లో అమ్ముతున్నాను. ఎప్పుడంటే అప్పుడు మిల్లెట్స్‌తో దోశ, పొంగల్, ఇడ్లీ చేసుకునేలా ఇన్‌స్టంట్ రెడీమిక్స్ తయారు చేశాను. జొన్నలతో పాస్తా, నూడుల్స్, సేమియాలు తయారు చేశాను. ఇక మైదాతో అవసరమే లేదు. వీటిని ఎలా వండుకోవాలో చెబుతూ వీడియోలు చేశాను. ఇ-కుక్‌బుక్ రాశాను. ఈ డిజిటల్ బుక్ హైదరాబాద్ రుచులు వెబ్ సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంది. వంటింటికి విదేశీ అతిథులు ఇండియాలో ఫ్యామిలీ లైఫ్, సోషల్ లైఫ్ గురించి తెలుసుకోవడానికి విదేశీయులకు ఆసక్తి ఉంటుంది. అలాంటి పర్యాటకులు మా ఇంటికి వస్తారు. చపాతీ, బిర్యానీ, రోజువారీ వంటలు చేసుకోవడం తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. అలాంటి పర్యాటకులు టూరిజం డిపార్ట్‌మెంట్ సహకారంతో మా ఇంటిని సందర్శిస్తారు. మా ఇంట్లో ఒక పూట ఉండి పోతారు. నెలలో రెండు, మూడుసార్లు ఇలా వస్తుంటారు. వాళ్లతో మన వంటలు చేయిస్తాం. ఇలా వంటలు నేర్పడం, మరచిపోయిన వంటకాలను గుర్తు చేయడం, ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించడం ద్వారా ఇంత పాపులర్ అయ్యాను. యూట్యూబ్‌లో ఒక మిలియన్ మంది ఫాలో అవుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా లక్షల మంది ఫాలోయింగ్ ఉంది. ఇంతమంది ఆదరణ, అభిమానం వల్ల సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అవార్డులు అందుకున్నాను.

# మహిళా బిల్లుపై బీజేపీది కపట నీతి

## మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** మహిళా రిజర్వేషన్ బిల్లుపై భారతీయ జ నతా పార్టీ అనుసరిస్తున్న విధానం కపట నీతికి నిదర్శనమని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత తీవ్రంగా విమర్శించారు. శుక్రవా రం విలేకరులతో మాట్లా డుతూ మహిళల సాధికా రత పేరుతో బీజేపీ ప్రజలను త ప్పుదారి పట్టిస్తోందని ఆమె ఆరోపించారు. మహిళా బిల్లును డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా అమలు ఆలస్యం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇది మహిళలను మోసం చేసే చర్య గా అభివర్ణించారు. రాబోయే తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ లాభాల కోసం ఈ బిల్లును ఉపయోగించు కుంటుందని మండిప డ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని సునీత తెలిపారు. దేశానికి మహిళా ప్రధా నమంత్రి, రాష్ట్రపతిని అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతు ందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. మహిళల నిజమై న అభివృద్ధి కోసం తక్షణమే మహిళా బిల్లును అమలు చే యాలని, ఎలాంటి షరతులు లేకుండా పార్లమెంట్‌లో అమ లుకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పేం దుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు.

# ఫ్రీగా గూగుల్ ఏఐ కోర్సు..

ఏ రంగం చూసినా ఏఐ వాడేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ విద్యార్థుల కోసం గూగుల్ ఏకంగా 3 వేలకుపైగా ఏఐ, టెక్ కోర్సులను ఉచితంగా అందిస్తుంది. ఈ ఏడాది గూగుల్ అందిం చిన అతిపెద్ద ఏఈ అవకాశాలలో ఇది ఒకటి. చాలా మంది ఇప్పటికే ఏఐ కోర్సుల్లో చేరి నైపుణ్యాలను ఒరిసి పట్టుకుంటున్నారు. గూగుల్ ఆఫర్ చేస్తున్న ఈ కోర్సులు ఎందుకూ పనికిరాని సర్టిఫికెట్ కోర్సులుగా భావిస్తే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇది కేవలం యాదృచ్ఛిక అభ్యాస పోర్టల్ కాదు. నిజానికి ఏఈ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పలు సాంకేతికతలను రూపొందించిన గూగుల్ బృందాలచే రూపొందించబడిన కోర్సులు ఇవి. ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీలైన డెలాయిట్, యాక్సెంచర్‌తో సహా 150కి పైగా కంపెనీలు గుర్తించే నిజమైన సర్టిఫికేషన్‌లు ఇవి. ఈ ప్రోగ్రామ్‌లను పూర్తి చేసిన అభ్యర్థులను మాత్రమే ఈ కంపెనీలు నియమించు కుంటున్నాయి

# కాప్రా చెరువు అభివృద్ధికి... రూ. 35 కోట్లు...

## ఉప్పల్‌లో చెరువుల సుందరీకరణకు భారీ ప్రణాళిక





**హైదరాబాద్, ఏప్రిల్ 17, (తెలంగాణ దిశ) :** ఉప్పల్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కాప్రా చెరువు అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం కాప్రా చెరువును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించిన పరమేశ్వర్ రెడ్డి, త్వరలోనే చెరువులో సుందరీకరణ పనులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ నల్ల చెరువులో రూ.20 కోట్లతో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. అలాగే నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువు అభివృద్ధికి రూ.30 కోట్లు, రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధికి రూ.17 కోట్లు కేటాయించి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, స్వర్ణరాజు శివమణి, పజ్జూరి పావని రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, తుంగ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, అజీజ్, కందిగూడ బాబురావు, కెవిఎల్ఎన్ రావు, కాసుల పోషయ్య గౌడ్, నరెడ్డి నీరజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకోనున్న కాప్రా చెరువు**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. మొత్తం రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్‌లో చెరువు సుందరీ కరణతో పాటు పలు ఆధునిక సదుపాయాలను కల్పించను న్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా చెరువు పరిధిలో పాడైన ప్రాంతాల్లో బౌండరీ రక్షణ పనులు చేపట్టడం, చెరువు అడుగుభాగంలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించడం, డీ-వీడింగ్, డీ-వాటరింగ్ పనులు నిర్వహించనున్నారు. అలాగే చెరువు చుట్టూ పెరిఫెరల్ బండ్ నిర్మాణం, స్లోప్ ప్రొటెక్షన్ పనులు చేపట్టబడతాయి. ఇన్లెట్ల వద్ద సెడిమెంటేషన్ పాండ్ నిర్మాణం, ఇన్లెట్లు, బాక్స్ కల్వర్టులు, సిల్ట్ కలెక్షన్ చాంబర్ల పునరుద్ధరణ కూడా ప్రణాళికలో ఉన్నాయి. అదనంగా చెరువులో ఐలాండ్ ఏర్పాటు చేయడం, నాలుగు పైప్ కల్వర్టుల నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌తో పాటు వెస్ట్ వీర్ నిర్మాణం చేపట్టనున్నారు. చెరువు వద్ద సందర్శకుల కోసం ఎంట్రన్స్ గేట్, ఆర్చ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్ సౌకర్యాలు కల్పించనున్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు బండ్‌పై రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక ఆకర్షణగా గజీబో, ఫ్లోటింగ్ వెట్‌ల్యాండ్, ఫ్లోటింగ్ ఫౌంటెన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే బతుకమ్మ ఘాట్, వినాయక నిమజ్జన కోసం ప్రత్యేక స్థలాన్ని అభివృద్ధి చేయనున్నారు. వాకింగ్ ట్రాక్ వెంట విద్యుత్ దీపాల ఏర్పాటు ద్వారా రాత్రి వేళల్లో కూడా సందర్శకులకు సౌకర్యం కల్పించబడుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే కాప్రా చెరువు ప్రాంతం నగరంలో ఒక ముఖ్యమైన వినోద కేంద్రంగా మారి, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడనుంది.



# విజయనగరంలో కొత్త పోలీస్ స్టేషన్లు

**విజయనగరం,తెలంగాణ దిశ :** విజయనగరం జిల్లాలో రెండు పోలీసు స్టేషన్లను ప్రారంభించబోతున్నారు. జిల్లాలో జనాభా పెరుగుదల, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నేపథ్యంలో ఈ 2 కొత్త పోలీస్ స్టేషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. నెలఖరులోగా కార్యకలాపాలు మొదలయ్యేలా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరంలో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రతిపాదనకు ఆమోదం లభించగా, భోగాపురంలో విమానాశ్రయం కోసం ప్రత్యేకంగా మరో స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇవి శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించనున్నా యి. విజయనగరం జిల్లాలో త్వరలోనే కొత్తగా రెండు పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. జనవరి నెలఖరులోగా ఈ రెండు పోలీస్ స్టేషన్ల కార్యకలాపాలు మొదలవుతాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరంలో పెరుగుతున్న జనాభాకు మెరుగైన సేవలు అందించేందుకు గాను అధికారులు ఈ రెండు పోలీస్ స్టేషన్లను ప్రారంభించబోతున్నారు. వీటిలో ఎన్నో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కూడా ఉంది. అలాగే, భోగా పురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటం వల్ల.. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. ప్రత్యేకంగా మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు స్టేషన్లు ప్రజలకు మరింత చేరువగా ఉండి, శాంతిభద్రతలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

విజయనగరంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఎన్నోసార్లు ప్రతిపాదించారు. వీటికి తాజాగా ఆమోదం లభించింది. విజయనగరం లో జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో, ప్రస్తుతం ఉన్న రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సేవలు అందించడం కష్టమవుతోందని గుర్తించారు. ఈ నేపథ్యంలో, కేఎల్ పురం, కణపాక ప్రాంతాల్లో కొత్త స్టేషన్ ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతోంది. నెలఖరులోగా తాత్కాలిక భవనంలో ఈ స్టేషన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భోగాపు రంలో అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, అక్కడ ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భోగాపురం పోలీస్ స్టేషన్‌తో పాటు, విమానాశ్రయం పరిధిలో ప్రోటోకాల్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ప్రత్యేక అవసరాల కోసం ఈ కొత్త పోలీస్ స్టేషన్ మంజూరైంది. భోగాపురం విమానాశ్రయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్ కూడా విజయవంతమైంది. జూలై నుంచి భోగాపురం విమానాశ్రయం సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. భోగాపురం విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ప్రారంభం కాకముందే, స్టేషన్ ఏర్పాటు, అధికారుల నియామకంపై పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ రెండు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతోందని అధికారులు అంటున్నారు.

# ధనవంతుల కోసం యూరప్‌తో ఒప్పందం

## లగ్జరీ కార్లపై భారీగా సుంకాలు తగ్గింపు



**న్యూఢిల్లీ :** ధనవంతుల ఆసక్తుల కోసం యూరోపియన్ యూనియన్ (ఇయు)తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి వెంపర్లాడుతోంది. లగ్జరీ కార్ల టారిఫ్‌లపై భారీగా సుంకాలను తగ్గించడానికి మోడీ సర్కార్ అంగీకరించినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. దీనికి సంబంధించి న కీలక ప్రతిపాదనలు సిద్ధం అవుతోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఇయు నుంచి దిగుమతి అవుతున్న ఆ కార్లపై ప్రస్తుతం 110 శాతంగా ఉన్న టారిఫ్‌లు 40 శాతానికి తగ్గించేందుకు కేంద్రం అంగీకరించింది. 15వేల యూరోల (దాదాపు రూ.16 లక్షలు) కంటే ఎక్కువ ధర ఉ న్నవాటికి ఈ వెసులుబాటు కల్పించనుంది. భవిష్యతులో ఈ సుంకాలు మరింత తగ్గొచ్చని అంచనా. టారిఫ్‌లను భారీగా తగ్గించే వోక్స్‌వ్యాగ న్, మెర్సిడజ్ బెస్, బిఎండబ్ల్యు వంటి యూరప్ లగ్జరీ కార్లు భారత మార్కెట్లో మరింత అమ్మకాలను పెంచుకోనున్నాయి.

భారత్, ఇయు మధ్య ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉ ందని ఇటీవల ఇయు అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ పేర్కొన్నా రు. తాము చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దశలో ఉ న్నామన్నారు. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తున్నా రన్నారు. దీనివల్ల కోట్లాది మంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి, దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఉర్సులా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ప్రస్తుత పర్యటనలోనే భారత్, ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక అంగీకారం జరగొచ్చని తెలుస్తోంది.

# గ్రేటర్ లో బలవంతులదే రాజ్యం?


**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనలో పారదర్శకత ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల బదిలీలు ప్రహసనంగా మారాయి. సమర్థత, నిజాయితీ కంటే రాజకీయ అండదండలు, పైరవీలకే పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, ఏసీబీ విచారణల పరిధిలో ఉన్నవారు సైతం చక్రం తిప్పుతూ, బదిలీ అయిన గంటల వ్యవధిలోనే తిరిగి తమకు నచ్చిన పోస్టింగ్లను దక్కించుకుంటున్న వైనం బల్దియాలో చర్చనీయాంశంగా మారింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకుంటున్న నిర్ణయాలు, జారీ చేస్తున్న సర్క్యులర్లు గందరగోళానికి గురిచేస్తున్నాయి. మొదట ఒక అధికారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం.. రాజకీయ ఒత్తిళ్లు రావడం తోనో, లేక తెరవెనుక ఒప్పందాల తోనో కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకుని కొత్త సర్క్యులర్ జారీ చేయడం పరిపాటిగా మారింది. ఈ వ్యవహారం వెనుక భారీ ఎత్తున దందా నడుస్తోందన్న ఆరోపణలు వి నిపిస్తున్నాయి. అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ గా ఉన్న జ్యోతి రెడ్డి వ్యవహారం విస్మయం కలిగిస్తోంది. కమిషనర్ ఆర్వీ కర్ణన్ మొదట జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆమెను పటాన్చెరువు డీసీ గా బదిలీ చేశారు. అయితే, ఆ ఉత్తర్వు వెలువడిన గంటల వ్యవధిలోనే సీన్ మారిపో యింది. రాజకీయ ఒత్తిడితో తిరిగి ఆమెను అమీన్పూర్డీసీగానే కొనసాగిస్తూ కమిషనర్ సవరించిన సర్క్యులర్ జారీ చేశారు.

గంటల వ్యవధిలో ఆమె బదిలీ ఎందుకు ఆగింది.. ఆమె వెనుక ఉన్న శక్తి ఎవరన్నది ఇప్పుడు ప్రశ్నార్థకం. పటాన్చెరు డీసీగా పనిచేస్తున్న సతీష్ విషయంలోనూ ఇదే తంతు నడిచింది. మొదట ఆయన్ను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. సాధారణంగా హెడ్ ఆఫీస్‌కి పంపడమంటే లూప్ లైన్ కింద లెక్క. కానీ, రెండు గంటల్లోనే చక్రం తిప్పిన సదరు అధికారి.. ఏకంగా యూసఫ్ గూడా డీసీగా కీలకమైన పోస్టింగ్ దక్కించుకోవడం విశేషం. ఆదిభట్ల డీసీగా ఉన్న సత్యనారాయణ రెడ్డిని మొదట యూసఫ్ గూడాకు బదిలీ చేశారు. అయితే, ఆయనకు ఆ స్థానం నచ్చలేదో లేక ఆదిభట్లలోనే ఉండాలని రాజకీయ నేతలు కోరుకున్నారో తెలియదు కానీ, రెండు గంటల్లోనే ఆయన బదిలీ ఉత్తర్వులు రద్దయ్యాయి. తిరిగి ఆదిభట్ల డీసీగానే పోస్టిం గ్ ఇస్తూ కమిషనర్ కార్యాలయం నుంచి మరో ఆర్డర్ వచ్చింది. బడంగ్పేట కార్పొరేషన్ వ్యవహారం అయితే అవినీతికి నిలువుటద్దంగా మారింది. బడంగ్పేట కమిషనర్గా ఉన్న సరస్వతిపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమెను ఇటీవలే కమిషనర్ ఆర్వీ కర్ణన్ హెడ్ ఆఫీస్కు సరెండర్ చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారు. ఆమె తనకున్న పొలిటికల్ ఇన్ఫ్లుయెన్స్తో ఏకంగా బడంగ్పేట సర్కిల్కు డిప్యూటీ కమిషనర్ పోస్టును సృష్టించుకుని, తెప్పించుకుని మరీ తిరిగి అదే స్థానంలో తిష్టవేయడం గమనార్హం. అవినీతి ఆరోపణలున్న వ్యక్తికి ప్రమోషన్ లాంటి పోస్టింగ్ ఇవ్వడంపై నిజాయితీ గల ఉద్యోగులు విస్తుపోతున్నారు.

# ఇక తగ్గనున్న రిజిస్ట్రేషన్ కష్టాలు!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం వాహన రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త పద్ధతి అమలులోకి తెచ్చింది. ఇటు వాహనదారులకు, అటు రవాణా అధికారులకు ఇద్దరికీ మేలు జరిగేలా నూతన విధానం నుంచిఅమలులోకి వచ్చింది. వాహనం కొన్న చోటే రిజిస్ట్రేషన్ చేసే విధానం ప్రవేశపెట్టింది. మాదాపూర్ రవాణా కార్యాలయంలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో రాష్ట్రమంతా అమలులోకి తెచ్చింది. కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే ఇకపై ఆర్టీవో కార్యాలయాల్లో క్యూలు, చక్కరలు అవసరం లేదు. డీలర్లు ఫొటోలు, డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో సమర్పించి నంబర్ కేటాయిస్తారు. డీలర్లు ఇన్‌వాయిస్, బీమా, చిరునామా ధ్రువీకరణ, వాహన చిత్రాలు అప్‌లోడ్ చేస్తారు. అధికారులు డిజిటల్ పరిశీలన తర్వాత ఆమోదం ఇస్తారు. ఆర్సీ కార్డు చిరునామాకు పోస్ట్ అవుతుంది. అవసరమైతే షోరూమ్‌లో తనిఖీ జరుగుతుంది. అయితే కొత్త విధానం ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే. వాణిజ్య వాహనాలు ఆర్టీవో లోనే చేసుకోవాలి. ఆర్టీవోలో స్లాట్ బుకింగ్, వేచి ఉండటం ముగిసిపో తుంది. కొనుగోలు రోజు సాయంత్రానికి రిజిస్ట్రేషన్ పూర్తి. పట్టణ ప్రజలకు మార్గదర్శకం. డిజిటల్ పారదర్శకత పెరుగుతుంది, అక్రమా లు, బ్రోకర్ వ్యవస్థ తగ్గుతుంది. ఈ వ్యవస్థ వాహన డీలర్లను బలోపే తం చేస్తుంది. వినియోగదారుల అనుభవం మెరుగవుతుంది. రాష్ట్ర వ్యాప్త అమలుతో ట్రాఫిక్, కార్యాచరణ సమస్యలు తగ్గుతాయి. తెలం గాణ సంయుక్త రవాణా కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నూతన విధానాన్ని ప్రారం భించారు. ఈ విధానం వల్ల వినియోగదారులకు సమయం ఆదా అవుతుంది. రిజిస్ట్రేషన్ కోసం రవాణా కార్యాలయం చుట్టూ తిరగాల్సి న అవసరంలేదు. వాహనం అమ్మిన డీలర్ శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేస్తారు. రవాణా శాఖ అధికారులు ఆన్లైన్లో పరిశీ లించి తుది నిర్ణయం తీసుకుంటారు. ఉదయం వాహనం కొను గోలు చేస్తే.. సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకవేళ ఆ వాహనాన్ని సాయంత్రం కొనుగోలు చేస్తే.. రిజిస్ట్రేషన్ మాత్రం మరుసటి రోజు పూర్తవుతుంది. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కోసం ఇన్ వాయిస్, ఫారం 21, ఫారం 22, ఇన్సూరెన్స్, అడ్రస్ ప్రూఫ్, వెహికల్ ఫోటోలను డీలర్ ఆన్లైన్లో అప్లోడ్ చేస్తాడు. రవాణా శాఖ అధికారి ఆ దరఖాస్తు మొత్తాన్ని పరిశీలించి.. రిజిస్ట్రేషన్ నెంబర్ కేటాయిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయిన తర్వాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ స్పీడ్ పోస్ట్ ద్వారా వాహనాన్ని కొనుగోలు చేసిన వ్యక్తికి వెళ్తుంది. శాశ్వత రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమైతే వాహనాలను తనిఖీ చేస్తామ ని.. డీలర్ల షోరూంలోకి వెళ్లి వాహనాలను పరిశీలిస్తామని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ విధానం కేవలం బైక్, కార్లకు మాత్రమే వర్తిస్తుంది. కమర్షియల్ వెహికల్స్ రిజిస్ట్రేషన్ యధావిధిగా ఆర్టీవో కార్యాలయాలలోనే జరుగుతూ ఉంటుంది.

# అక్షర యజ్ఞం..పంప భారత అనువాదం




పంప మహాకవి కన్నడ భాషలో రాసిన భారతం 500-600 పేజీలు కాగా, తెలుగు భాషలో 1,800 పేజీలతో వెలువడింది. దీనిని ఒక అక్షర యజ్ఞంగానే భావించక తప్పదు. ఎందుకంటే.. అనంతపూర్‌కు చెందిన డాక్టర్ జోస్యుల సదానంద శాస్త్ర పంప భారతాన్ని కన్నడ భాష నుండి తెలుగు భాషలోకి (విక్రమార్జున విజయం) పేరిట అనువాదం చేయడంలో ఎంత సాహసించారో మాటల్లో చెప్పనలవి కాదు. 1,100 ఏండ్ల క్రితం కన్నడంలో రాసిన ఈ పుస్తకాన్ని ఎవరూ తెలుగు భాషలోకి తీసుకురాలేకపోయారు. ఈ పుస్తకంలో ప్రతి పదానికి అర్థం సవివరంగా పేర్కొన్నారు. పంపన కవి రాసిన భారతం అనువాదం బృహత్ ప్రయత్నమనే చెప్పకతప్పదు. ఈ బృహత్ యజ్ఞంలో జోస్యుల సదానంద శాస్త్రతో పాటు ఉభయభాషా విశారదులైన అనంతపూర్ శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత కన్నడ ఆచార్యులు డా కే .శేష శాస్త్ర, బెంగళూర్‌లోని ఆచార్య పాఠశాలకు చెందిన పండితులు డా కే ఆర్ గణేష్, శతావధాని డా ఆర్ గణేష్ తమ వంతు పాత్ర పోషించారు. తొంభై ఏండ్ల వయసులో ఉన్న అంతర్జాతీయ సాహిత్యమూర్తి హంపన కూడా తాను వేయించిన పంపన చిత్రాలు అందించి సాయం చేశారు. తెలుగు భాష పట్ల ఆయనకు ఉన్న గౌరవం .. తెలుగు ప్రజావళి పట్ల ఆయనకు ఉన్న అభిమానం వేనోళ్ల కొనియాడదగినది. తెలుగు సాహిత్య వికాసానికి తొలినాటి పునాదులు వేసిన పంపన కృషి మరొకసారి వెలుగులోకి వచ్చి, ఆయనకు తగిన గుర్తింపు, గౌరవం ఇప్పుడైనా తెలుగు సాహితీ లోకంలో దక్కాల్సి ఉంది.

బోధన్ ప్రాంతం మీద 30-50 పేజీలు: ఎప్పుడూ మూలాల్లోకి చూడాలి అని డా నాళేశ్వరం శంకరం అంటూ ఉండేవారు. బోధన్ చరిత్ర ఎంతో గొప్పది. అందుకే ఎప్పుడో 1,100 ఏండ్ల క్రితం రాసిన విక్రమార్జున విజయంలో బోధన్ ప్రాంతం మీద 30-50 పేజీలు ఉన్నాయంటే కుతూహలం కలిగింది. ఎన్నో ఏండ్లు ఆ పుస్తకాన్ని అనువాదం చేయించాలని తపన పడ్డాను. చివరికి అనంతపూర్‌లో జోస్యుల సదానంద శాస్త్రని సంప్రదించాను. అసలు పంపనే పూని జోస్యుల సదానంద శాస్త్రతో రాయించుకున్నాడా అనిపించేంత గొప్పగా శాస్త్ర ఈ పంప భారతం కన్నడ నుండి తెలుగు భాషలోకి అనువాదం చేశారు.

కథా సారాంశం: 14 అశ్వాసాలు ఉన్న ఈ 1,800 పేజీల పుస్తకం కన్నడ నుండి తెలుగులోకి అనువాదమైంది.

పంపన 9 శతాబ్దంలో రాసిన విక్రమార్జున విజయాన్ని తెలుగులోకి తీసుకురావటానికి ప్రథమ అడ్డంకి భాష, వర్ణనలు, పాత్ర చిత్రణ, రసపోషణ, ఛందస్సులు. ఎన్నో తరాల కిందటి పుస్తకం ఇది. భరతవంశ పుట్టుక నుండి మొదలైన ఈ కథ ఒకే వంశానికి చెందిన కొన్ని తరాల కథ. ముఖ్య ప్రాధాన్యం కురుపాండవ జననం ..రాజ్యాధి కారం కోసం జరిగిన ఘర్షణలు, చివరికి కురుక్షేత్ర సంగ్రామం.. శూరుల శౌర్యాలు.. యోధుల మరణాలు.. మరణించినవారి ఉత్తరక్రియలు.. వ్యూహాలు.. ప్రతివ్యూహాలు చివరికి కడుపు కోతలు.. అంతిమంగా కౌరవుల పతనం.. పాండవుల విజయం.. సుభద్ర అర్జునుల పట్టాభిషేకం.. కుంతి, గాంధారి, ధృతరా(ష్టులు తపోవనానికి తరలిపోవటంతో కథ ముగుస్తుంది. స్వర్గారోహణ పర్వం మాత్రం ఉండదు. అర్జునుని నామకరణంలో అరికేసరి బిరుదులన్నీ అర్జునుని పేర్లుగా రాయటం, భారతంలో ఎవరినీ తలవకు.. కర్ణుని తలుచుకో.. భారతం కర్ణ రసాయనం అంటాడు పంపన.


శాంతా వసంత ట్రస్ట్ సాయంతో పుస్తకరూపం: అనువాదానికి నాలుగేండ్లు కష్టపడ్డా ..1,100 ఏళ్లుగా ఈ పుస్తకాన్ని ఎవ్వరూ తెలుగులోకి తీసుకు రాలేకపోయినా ..ఈ చరిత్రను ప్రజలకు అందించాలంటే ప్రచురణ కావాలి కదా..ఇది మళ్లీ ఒక పెద్ద యజ్ఞం అయ్యింది. మొండిధైర్యంతో అనువాదం పూర్తి చేయగలిగినా లక్షల్లో ప్రచురణ కావాలి. ఎన్నో అవాంతరాలు వచ్చినా ఏడాదిగా రైన్ బో ప్రింటర్స్ నరేంద్ర ఎంతో శ్రమకోర్చి పుస్తకాన్ని తయారుచేశారు. ఈ అనువాదంలో ఏ సమస్యకైనా సులువుగా పరిష్కారం సూచించే ఆచార్య తంగెడ కిషన్‌రావు సలహాతో.. డా.హరికృష్ణ మాట సాయంతో శాంతా బయోటెక్ సంస్థ అధినేత వరప్రసాదరెడ్డి సమ్మతించటంతో గొప్ప పుస్తకం అందరికీ దక్కాలనే సదుద్దేశంతో ఆకర్షణీయంగా ముద్రించి ఇచ్చారు రెయిన్ బో ప్రింట్ నరేంద్ర.

ఈ గ్రంథం ఒక ఆణిముత్యం..: ఈ బృహత్ ప్రయత్నం ఇంతటితోనే ఆగిపోకూడదు. తెలుగు సాహిత్య చరిత్రను మరొక రెండు వందల సంవత్సరాల పాటు పొడిగించగలిగే నేపథ్యాన్ని, బలమైన సాక్ష్యాలను అందిస్తున్న ఈ గ్రంథం ఒక ఆణిముత్యం. తెలుగులో విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, తెలుగు భాషాభిమానులు ఈ దిశగా మరింత విస్తృత పరిశీలన, పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని ఈ పుస్తకం చెబుతుంది. అంతేకాకుండా తెలం గాణ సాహిత్య చరిత్రను ఈ గ్రంథం ప్రాతిపదికగా పునరుద్ధరిం చాల్సిన అవసరం ఏర్పడుతున్నది. తెలంగాణ చరిత్రకు దర్పణం ఇది. 1,100 ఏండ్ల క్రితమే పంప విక్రమార్జున విజయంలో బోధన్ ప్రాంతం గురించి విపులంగా రాశారు. పంపన రచనల పరిశోధన కోసం ఒక ప్రత్యేక అధ్యయన కేంద్రాన్ని బోధన్ ప్రాంతంలో కానీ నిజామాబాద్ తెలంగాణ విశ్వవిద్యాలయంలో కానీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు శాఖలు, విశ్వవిద్యాలయాలు ఈ దిశగా మరిన్ని పరిశోధనలతో, విశ్లేషణల తో, గ్రంథాలను పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. పంపనను కన్నడ ప్రజలు ఆదికవిగా సొంతం చేసుకున్నప్పటికీ ఈ నేల బిడ్డగా కూడా మనం ఆయనను గౌరవించుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ విధమైన బహుళ కోణాల్లో కృషి జరిగినప్పుడే తెలంగాణ విస్మృత సాహిత్య చరిత్ర వెలుగులోకి వచ్చి సంపూర్ణ సాహిత్య రూపం ఆవిష్కృతమవుతుంది. కన్నడ భాషకే కాదు.. తెలుగు భాషకు కూడా ఆదికవే..: కన్నడ భాషకి ఆదికవే కాదు.. తెలుగు భాషకు కూడా ఆదికవిగా పరిశోధకులు ఇప్పుడు తేలుస్తున్న పంప మహాకవి పంపభారతంతో పాటుగా చాలా గ్రంథాలు రాశాడు. ఎంతోమంది చరిత్రకారులు నిజామాబాద్ జిల్లా, బోధన్ చరిత్రను పరిశీలించి, పరిశోధించి ఎన్నో విషయాలు ఎరుకపరిచారు.

పంపకవి తెలంగాణ వాడేనని సాధికారికంగా చెప్పారు. నేలటూరి వేంకటరమణయ్య చెప్పినట్టు విక్రమార్జున విజయం కొత్త ఒరవడితో సాగే లౌకిక కావ్యంగా అర్జున పాత్రగా అనిపించినా అరికేసరి మాత్రమే మనకు కనిపిస్తాడు. విక్రమార్జున విజయాన్ని అంకితం చేసినందుకు తన ఆస్థానకవి అయిప పంపనను కవితా గుణార్ణవుడు అనే బిరుదుతో ఘనంగా సత్కరించాడు. కన్నడ, తెలుగు, సంస్కృత భాషల్లో అఖండ పాండిత్యం పంపనకే కాక అతని తమ్ముడు జిన వల్లభుడికి కూడా ఉందని.. కురిక్యాల శాసనాన్ని గుర్తు చేస్తున్నారు చరిత్రకారులు. తొలి తెలుగు కంద పద్యం అక్కడే కనిపించిందని. జగిత్యాల దగ్గరి ధర్మపురి అగ్రహారాన్ని పంపనకి అనుగ్రహంతో దానం చేశారని చెబుతారు.

**సదానంద శాస్త్ర వైదుష్యం:**


జోస్యులసదానంద శాస్త్ర కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా కమ్మరచేడులోజన్మించారు. తిరుపతి శ్రీ వేంకటే శ్వర ప్రాచ్య కళాశాల నుంచి పట్టభద్రులై శ్రీ వేంకటేశ్వర వర్సిటీ నుంచి ఎంఏ చేశారు. బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి 'పంప- నన్నయ తులనాత్మక అధ్యయనం'పై డాక్టరేట్ చేశారు. అనంతపురం సాయిబాబా నేషనల్ జూనియర్ కళాశాలలో 33 ఏండ్లపాటు అధ్యాపక వృత్తి నిర్వహించి 2010లోరిటైరయ్యారు. కన్నడం నుంచి తెలుగులో 20కి పైగా, తె లుగునుంచి కన్నడకు ఏడు గ్రంథాలు అనువదించారు. హరికథకుడుగాఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల్లో పేరు తెచ్చుకున్నారు. అష్టావధానాలు, ఆధ్యాత్మికోపన్యాసాలు,పురాణ ప్రవచనాలు ఆయనకు ఖ్యాతి తెచ్చాయి.



## నాలుగు పదులు దాటితే..

చికిత్స కంటే నివారణే ఉత్తమమైనది అని తరచుగా వింటుంటాం. ఖరీదైన చికిత్స, ప్రాణహానికలిగించే రోగాలపట్లేకాదు వస్తేపోని పలురకాల జబ్బులకు కూడా ముందు జాగ్రత్తే ఉత్తమం. ముఖ్యంగా నలభై దాటాక ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వాళ్లు ఆరోగ్యంగానే కాదు, ఆర్థికంగానూబాగుంటారు. అయితేఆరో గ్యంపై అవగాహన లేక చాలా మంది వైద్య పరీక్షల విషయంలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తుంటారు. పరీక్షలు చేయించుకుంటే ఏదైనా రోగం బయటపడుతుందనే భయంతోనూ కొందరు టెస్టులకు వెనకడుగు వేస్తుంటారు. కానీ,ముదిరిన తర్వాత రోగం బయటపడితే, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా బతుకు తయారవుతుంది. అందుకే ఒక వయసు వచ్చిన తర్వాత ఏడాది, రెండేండ్లకు ఒకసారైనావైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండేందుకు, రాబోయే రోగాలను అంచనా వేసేందుకు ఏ వయసులో ఏ పరీక్షలు చేయించుకోవాలో నిపుణులు సూచిస్తున్నారు. ఎన్నాళ్లకు ఒకసారి పరీక్షలు అవసరమో చెబుతున్నారు. ఫుల్‌బాడీ చెకప్‌లకు డబ్బులు వృథా చేయకుండా, వయసుకు తగ్గ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. లక్షణాలేవీ బయటపడకుండాశరీరంపై దాడి చేసే రోగాల విషయంలో నలభై దాటాక అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు. కొన్ని పరీక్షలు అనివార్యంగా చేయించుకోవాలి. బీపీ: కనీసం ఏడాదికి ఒక్కసారైనా బీపీ చెకప్ చేయించుకోవాలి. హైపర్ టెన్షన్ అనేది గుండెపోటు, గుండె జబ్బులకు దారితీస్తుంది. కాబట్టి రెగ్యులర్‌గా బీపీ చెకప్ చేసుకుంటూ ఉండాలి.ఫాస్టింగ్ గ్లూకోజ్/గ్లయికాసిలేటెడ్ హిమోగ్లోబిన్ (హెచ్‌బీఏవన్‌సీ): కనీసం మూడేళ్లకు ఒకసారి చేయించుకోవాలి. ఇది చిన్న వయసులోనే వచ్చేదయాబెటిస్, బరువు కోల్పోవడాన్ని ముందే చెబుతుంది. లిపిడ్ ప్రొఫైల్: ప్రతి మూడు నుంచి అయిదేండ్లకు ఒకసారి చేయించాలి. సాధారణ కొలె(స్టాల్ లెక్క తప్పుదారి పట్టిస్తుంది. కాబట్టి ఎల్‌డీఎల్ కొలె(స్టాల్ పరిమాణంపై దృష్టిపెట్టాలి. శరీర బరువు, నడుము చుట్టుకొలత:పొట్ట పెరగడం రక్తప్రసరణవ్యవస్థపై ప్రతికూలత చూపుతుంది. అందుకే శరీరంలో వచ్చే మార్పులు గమనిస్తూ ఉండాలి. కంటి పరీక్ష:ఏడాదికోసారి కంటి పరీక్షలు చేయించాలి. దృష్టిలోపాలు,గ్లకోమా సమస్య ఉన్నట్లయితే చికిత్స తీసుకోవాలి.డెంటల్ చెకప్: దంత సమస్యలు. గుండె జబ్బులు, షుగర్ వ్యాధికి కారణమవుతాయి. కాబట్టి ఏడాదికి ఒకసారైనా దంత పరీక్షలు చేయించుకోవాలి.పొగాకు,మద్యం,పదార్థాలవినియోగంఉంటే వాటి వల్లవచ్చే సమస్యలకు కూడా అదనంగా పరీక్షలు చేయించుకోవాలి.

# కాలుష్య కోరల్లో సిటీ శివార్లు




వ్యర్థ జలాలతో నిండిపోతున్న ఖాళీ స్థలాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గ్రేటర్ హైదరాబాద్ శివార్లు మరింత విస్తరిస్తున్నా యి. అంతే వేగంగా శివారు ప్రాంతాల్లో పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు, పబ్‌లు వెలుస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, కన్వెన్షన్ హాళ్ల నుంచి ఆహార వ్యర్థాలతో పాటు వ్యర్థ జలాలు కూడా భారీ మొత్తంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. వ్యర్థ్యాలను ప్రాసెసింగ్ చేయకుండా ఇష్టారీతిన బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించకుండా పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు వదులుతున్న వ్యర్థాలతో పరిసరాలన్నీ మురుగుతో నిండిపోతున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రజలతో పాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్‌ల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా భూమి, గాలి కాలుష్యానికి పాల్పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పురపాలక శాఖల అధికారులు కనీస తనిఖీలు నిర్వహించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. కోట్లాది రూపాయలతో ఏర్పాటుచేసిన హోటళ్లలో కనీసం ఎస్టీపీలు,సెప్టిక్ ట్యాంకులు నిర్మించు కోవడం లేదు. సెప్టిక్ ట్యాకులు, ఎస్టీపీలు లేకున్నా సంబంధిత అధికా రులు నిర్వహణకు అనుమతులెలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ మహానగరం మరింతగా విస్తరించింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పరుగులు పెట్టడంతో రియల్ ఎస్టేట్ రంగం ఉరకలేసింది. దీంతో నగరం నలువైపులా గణనీయంగా విస్తరించింది. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్‌మెంట్లు, వరల్డ్ క్లాస్ రెస్టారెంట్లు, రిసార్ట్స్ ఏర్పాటు ఊపందుకోవడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం శివార్లలోకి నాలా కనెక్షన్ అవసరం లేదని, ఎక్కడికక్కడ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. దీంతో శివారు ప్రాంతాల్లోని అన్ని బహుళ అంతస్తుల్లో ఎస్టీపీలను నిర్మించుకుంటున్నారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఎస్టీపీలు నిర్మించుకుని వ్యర్థాలను ప్రాసెస్ చేయాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. కానీ కొంతమంది అక్రమార్కులు హోట ళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, పబ్బుల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేసుకోకుండా పైపుల ద్వారా వ్యర్థాలను చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లోకి వదులుతున్నారు. దీంతో ఆ ప్రాంతాలన్నీ కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతూ భూమి, గాలి కాలుష్యం ఏర్పడుతున్నది. వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రతరమ వుతున్నది. శివారు ప్రాంతాల్లో ఎక్కువగా వివాదాల నడుమ ఉన్న భూములు కోర్టు కేసుల వల్ల ఖాళీగా ఉండటంతో అందులోకి యథేచ్ఛగా వదులుతున్నారు. అధికారులు కూడా చూసీచూడన ట్లు వ్యవహరిస్తు న్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్డు పరిస రాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. నగరానికి చుట్టూ ఇదే తంతు కొనసాగుతున్నా జీహెచ్ఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి, జల మండలి అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి ఎస్టీపీ లులేని హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్స్, పబ్‌లపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. లేదంటే శివారు భూములన్నీ కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో రాజ్యసభ రేస్ షురూ..!

**అమరావతి,తెలంగాణ దిశ :** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. ఈ ఏడాది జూన్ తో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అంతకంటే ముందే వారి స్థానంలో కొత్తవారి ఎన్నిక జరగనుంది. అయితే కూటమికి స్పష్టమైన బలం ఉండడంతో.. ఆ నాలుగు స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. వైసిపి కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడంతో ఆ పార్టీకి ఛాన్స్ లేదు. ఆ పార్టీ పోటీ చేయదు కూడా. ప్రస్తుతం వైసీపీకి ఏడుగురు ఎంపీలు ఉన్నారు రాజ్యసభలో. అయితే ముగ్గురు ఖాళీ కానుండడంతో నలుగురు సభ్యులు మిగలనున్నారు. అయితే కూటమి పార్టీలో మాత్రం చాలా మంది ఆశావహులు ఉన్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.ఈ ఏడాది జూన్లో ఏపీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సానా సతీష్, వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యం. ఏడాది కిందట సాన సతీష్ టిడిపి తరపున గెలవడంతో ఆయనకు రెన్యువల్ చేయనున్నారు. అయితే మిగతా మూడు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ ఎన్ని స్థానాలను తీసుకుంటుంది? జనసేనకు ఎన్ని? బిజెపికి ఎన్ని? అనేది చర్చ నడుస్తోంది. అయితే మొత్తం నాలుగు ఎంపీ స్థానాల్లో టిడిపికి మూడు, జనసేనకు ఒకటి దక్కే అవకాశం ఉంది. ఎందుకంటే గతంలో జనసేనకు అవకాశం కల్పించలేదు. బిజెపి ఎక్కువ ఎంపీ పదవులను దక్కించుకుంది. అందుకే ఈసారి బిజెపికి ఛాన్స్ లేదని.. జనసేనకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీకి మూడు పార్లమెంట్ స్థానాలకు గాను.. ఒకటి సానా సతీష్ కు కొనసాగింపు ఉంటుంది. మిగతా రెండు ఎంపీ పదవుల కోసం పార్టీలో విపరీతమైన పోటీ ఉంది. ముఖ్యంగా వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, భాష్యం రామకృష్ణ, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు.. ఇలా చాలామంది పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వర్ల రామయ్య గతంలో పార్టీ అధికారంలో లేనప్పుడే ఓడిపోతానని తెలిసి రాజ్యసభకు పోటీ చేశారు. అందుకే తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. మరోవైపు యనమల రామకృష్ణుడు సైతం రాజ్యసభ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని రకాల పదవులు అనుభవించారు. అందుకే ఇప్పుడు పెద్దల సభకు వెళ్లాలని ఆయన భావిస్తున్నారు.

# దొడ్డుబియ్యం అమ్మకం సవాలే!



**నల్గొండ,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వానికి దొడ్డు బియ్యాన్ని వేలం వేయడం సవాల్‌గా మారింది. గోదాములు, రేషన్ షాపుల వద్ద నిల్వ ఉన్న దొడ్డు బియ్యం విక్రయానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్ పిలిచినా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. వేలం వేయడం ఆల స్యమైన కొద్దీ నష్టం కూడా పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో దొడ్డు బియ్యం విక్రయానికి మరోసారి టెండర్‌ను ఆహ్వానించి.. త్వరగా విక్రయించాలని సంబం ధిత శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకం రెండోసారి ఆహ్వానించే టెండర్‌లో.. కిలో బియ్యం ధరను కొంత తగ్గించాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. సర్కార్ నుంచి అనుమతి రాగానే.. టెండర్ ఆహ్వానించా లనే యోచనలో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో ఉగాది నుంచి రాష్ట ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డులున్న వినియోగదా రులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటి వరకు రాష్ట్రంలో 1.40 లక్షల మెట్రిక్ ట న్నుల దొడ్డు బియ్యం మిగిలింది. ఈ బియ్యం విలువ సుమారుగా రూ.500 కోట్ల వరకు ఉంటుందని సివిల్ సప్లయ్ శాఖ అంచనా వేసింది. మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం టెండర్ ద్వారా విక్రయించా లని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలోనే పేరుకుపోయిన దొడ్డు బియ్యానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్‌ను ఆహ్వానించినా.. ఒక్క టెండర్ కూడా రాలేదు. దీంతో దొడ్డుబియ్యం కొనుగోలు కోసం టెండర్లు వస్తే గత మంగళవారమే తెరవాలి. కానీ ఒక్క టెండర్ కూడా రాకపోవడం తో.. మరోసారి టెండర్లను ఆహ్వానా నికి కసరత్తు చేస్తున్నారు.అయితే దొడ్డు బియ్యం కొనుగోలుకు మొదటి సారి బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణ కారణం మొత్తం నిల్వగా ఉన్న 1.40 లక్షల టన్నులను ఒకే లాట్ కింద పెట్టడమే ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఈ టెండర్‌క్ పెద్ద బిడ్డర్లు రాకపోవడం, చిన్నబిడ్డర్లు పాల్గొనే అవకాశం లేక పోవడం ప్రధాన కారణమని చెబుతున్నారు. కనీసం చిన్న లాట్లుగా ఏర్పాటుచేసి టెండర్ ఆహ్వానిస్తే ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా వేలం వేయా లనుకున్న బియ్యం ధరను కిలో రూ.24గా సివిల్ సప్లయ్ శాఖ ముందే నిర్ణయించడం కూడా బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాణకారణ మని చర్చ ఉంది. వేలం వేయాలనుకుంటున్న దొడ్డురకం బియ్యం అప్పటికే పాతపడటం, సగానికిపైగా పురుగులు పట్టి నాణ్యత లోపించి ఉండటంతో ఆ ధర మరీ ఎక్కువ అని బిడ్డర్లు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఇది సివిల్ సప్లయ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని వి ధానంతోనే సర్కార్‌కు ఆర్థికంగా తీవ్రనష్టం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండోసారి ఆహ్వానించే టెండర్లలో మార్పు లు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏప్రిల్ నుంచి రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని తెలిసినా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి దొడ్డుబియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీ మేరకు ఏప్రిల్ నెలలోనే ఉగాది పండుగ రోజునే సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో.. గోదాముల్లో 1.4 లక్షల టన్నుల బియ్యం, రేషన్‌షాపు డీలర్ల వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకుపోయినాయి.రేషన్‌షాపుల్లోని బియ్యం పందికొక్కులు బుక్కి, ముక్కిపోయి పాడైపోతు న్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డీలర్లు అధికారులు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అధికారుల ఉదాసీనత వల్లే 10 నెలలుగా రూ.500 కోట్ల విలువైన బియ్యం అటు రేషన్‌దుకాణాలు, ఇటు గోదాముల్లో మూలుగుతున్నట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దొడ్డుబియ్యాన్ని వేలం వేయాలని అప్పటి సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేసినా టెండర్ పట్టాలెక్కడానికి 4నెలలు పట్టడం గమనార్హం. అధికారులు ముందుగా స్టాక్ నిలిపేసి నా, లేదంటే స్టాక్‌ను వెంటనే వేలంలో అమ్మినా సివిల్ సప్లయ్‌కు భారీనష్టం తప్పేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎవరీ సృజన్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు వినిపిస్తున్న అత్యంత వివాదాస్పదమైన, ఆసక్తికరమైన పేరు సూదిని సృజన్ రెడ్డి. ప్రతీ దానికి సృజన్ రెడ్డి పేరును తెరపైకి తెస్తున్న బీఆర్ఎస్.. రేవంత్ పై ఆరోపణలు చేస్తోంది. కానీఈ సృజన్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ కాంట్రాక్టులు పొందారని డీటైల్స్ వెలుగులోకి వచ్చాయి.సూదిని సృజన్ రెడ్డికి కేవలం ఒక వ్యాపారవేత్తగానే కాకుండా, అధికార పార్టీ ఏదైనా తన హవాను కొనసాగించగల వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. సృజన్ రెడ్డికి ఉన్న రాజకీయ సంబంధాల చార్ట్ చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఆయన మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అల్లుడు కాగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య వైపు నుంచి ఆయనకు కాస్త దూరం బంధుత్వం ఉంది. ఇలా అటు ప్రతిపక్షం, ఇటు అధికార పక్షం రెండింటితోనూ ఆయనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.సృజన్ రెడ్డి పేరు మొదట ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ప్రాచరంలోకి వచ్చింది. ఈ కేసులో ఈడీ, సిబిఐ సోదాలు జరిగినప్పుడు ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. అప్పట్లో బీఆర్ఎస్ అగ్రనేతలకు అత్యంత సన్నిహితుడిగా, ఆ పార్టీ ఆర్థిక మూలాల్లో కీలక వ్యక్తిగా ఆయనపై ఆరోపణలు వచ్చాయి. రాజకీయ వర్గాల్లో కొందరు ఆయన్ని ఒక చిన్న చేపగా అభివర్ణిస్తే, మరికొందరు మాత్రం తెరవెనుక చక్రం తిప్పే “కింగ్‌పిన్” అని విశ్లేషిస్తుంటారకాంట్రాక్టుల విషయానికి వస్తే, సృజన్ రెడ్డికి చెందిన సంస్థలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ ప్రాజెక్టులను దక్కించుకున్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టుల్లో ఆయన సంస్థలు కీలక పాత్ర పోషించాయి. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల వేల కోట్ల విలువైన పనులు ఆయనకు దక్కాయని విపక్షాలు ఆరోపించేవి. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత కూడా సృజన్ రెడ్డి హవా తగ్గకపోవడం గమనార్హం.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

## దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపా యల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# యుద్ధం ఇరాన్, ఇజ్రాయెల్‌ది..

# లాభం మాత్రం ఒమన్‌ది..!



ఢిల్లీ,: ఇరాన్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది. రెండు దేశాలు రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ఒప్పందంలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఈ ఘర్షణతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధంలేని ఒమన్ దేశం ఆర్థికంగా భారీగా లాభపడబోతున్నది. హర్మూజ్ జలసంధి ని తిరిగి తెరిచేందుకు కుదిరిన ఒప్పందంలోని ఓ నిబంధన ఒమన్‌కు కాసుల వర్షం కురిపించనుంది. హర్మూజ్ జలసంధికి ఒకవైపు ఇరాన్ ఉండగా.. మరోవైపు ఒమన్ భూభాగమైన ముసందమ్ ద్వీపకల్పం ఉంది. తాజా ఒప్పందం ప్రకారం.. ఈ జలసంధి గుండా ప్రయాణించే ప్రతి నౌక నుంచి ఇరాన్‌తోపాటు ఒమన్ కూడా రవాణా రుసుము వసూలు చేస్తుంది. ఒక్కో నౌకపై సుమారు 2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.16.7 కోట్లు) వరకు వసూలు చేయనుండగా.. ఇందులో ఒమన్‌కు కూడా మంచి వాటా లభించనుంది. దాంతో ఒమన్ ఖజానాకు రోజూ వందల కోట్ల ఆదాయం వచ్చి చేరనుంది. అమెరికా, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న వివాదాల్లో ఒమన్ తరచూ మధ్యవర్తిగా వ్యవహరిస్తూ వస్తున్నది. శాంతి చర్చల్లో కీలకపాత్ర పోషించినందుకు ప్రతిఫలంగానే ఇప్పుడు ఈ ఆర్థిక ప్రయోజనాన్ని పొందుతోందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఒప్పందంతో మధ్యప్రాచ్యంలో ఒమన్ వ్యూహాత్మక ప్రాధాన్యం మరోసారి రుజువైంది. అయితే ఈ టోల్ ఫీజు ఏర్పాటుపై కొన్ని దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇరాన్, ఒమన్‌లు లాభపడినప్పటికీ ఈ అదనపు రుసుము భారం చివరికి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులపైనే పడుతుందని విమర్శిస్తున్నాయి. మొత్తం మీద ఈ కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్‌కు దాడుల నుంచి ఉపశమనాన్ని, అమెరికాకు చమురు రవాణాకు హామీని ఇచ్చింది. అయితే ఎలాంటి ఘర్షణలోనూ పాలుపంచుకోని ఒమన్‌కు మాత్రం ఊహించని రీతిలో భారీ ఆర్థిక లాభాన్ని తెచ్చిపెట్టింది. అందుకే అంతర్జాతీయ మీడియా దీనిని 'ఒమన్ సైజ్ గెయిన్' గా అభివర్ణిస్తోంది.

# జనసేపు వైపు నేతల చూపు

జనసేన

**కాకినాడ,తెలంగాణ దిశ :** దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పెంపుతో ఏపీ పొలిటికల్స్‌లో సరికొత్త డిస్కషన్ స్టార్ట్ అయింది. ఏపీలో 175గా ఉన్న అసెంబ్లీ స్థానాలు 269కి, 25 లోక్‌సభ సీట్లు 38కి పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. సీట్ల పెరుగుదల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఎక్కువ ప్లస్ పాయింట్ అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 175 సీట్లలో 164 సాధించిన కూటమి, 269 సీట్లలో 135 మ్యాజిక్ ఫిగర్‌ను ఈజీగా చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. అధికారంలో ఉన్న కూటమి పునర్విభజనను తమకు అ నుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. అయితే ఆల్రెడీ 175 నియోజకవర్గాల్లోనే బలమైన అభ్యర్థులు లేక ఇబ్బంది పడుతున్న వైసీపీకి.. పెరిగే సీట్లలో క్యాండిడేట్స్‌ను నిలబెట్టడం, గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పెద్ద సవాల్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపు ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికర సిచ్యువేష న్స్‌ను క్రియేట్ చేయొచ్చన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో టికెట్ ఆశావహులు ఎక్కుగానే ఉంటారు. గత ఎన్నికల్లోనే తమకు సీటు ఇవ్వలేదని అలిగిన నేతలు..సీటు త్యాగం చేసి పదవులు దక్కట్లేదన్న అసంతృప్తిలో ఉన్న నేతలు చాలామందే ఉన్నారు. అలాంటి వారికి సీట్ల పెంపుతో అవకాశం దక్కడం పక్కా. కూటమిగా వెళ్లినా సొంత పార్టీ నేతలకు టికెట్ల కేటాయింపు చంద్రబాబుకు ఈజీ కానుంది. గత ఎన్నికలప్పుడు సీట్ల పంపకాల కోసం పడ్డ ఇబ్బందులు ఈసారి ఉండకపోవచ్చు. ఇక 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ సీట్లలో పోటీ చేసి గెలిచి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే సమాయత్తం అవుతోంది. యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చే యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీ, లోక్ సభ సీట్ల పెంపు జనసైనికులకు వరంగా మారే అవకాశంఉంది. అయితేటీడీపీతో పొత్తులో ఉండటంతో తమకు రాజకీయ అవకాశాలు దక్కవేమోనన్న ఆందోళనలో ఉన్న పలువురు జనసేన నేతలకు గతంలోనే క్లారిటీ ఇచ్చారు పవన్. రిజర్వేషన్లు, స్థానిక పరిస్థితులు, పొత్తులను బట్టి టికెట్లు వస్తాయి. సీటు రాని వారికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయంటూ భరోసా ఇచ్చారు. అలా ఆయన మాటే శాసనంగా జనసేన కోసం పని చేస్తున్న వారికి సీట్లసంఖ్య పెంపు స్వీట్ న్యూస్‌గా మారనుంది. గత ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన 21 మందిలో ఎక్కువ మంది కొత్త వాళ్లే. పైగా కార్యకర్త స్థాయి నేతలకు టికెట్ ఇచ్చి చట్టసభల్లో అడుగు పెట్టే అవకాశం కల్పించారు పవన్. రాబోయే ఎన్నికల్లో మరింత మంది యువ నేతలకు అవకాశాలు దక్కనున్నాయి. పైగా మహిళ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే వీర మహిళలకు సీట్లు దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు అందరి చూపు జనసేన వైపు అన్నట్లుగా మారిపో యింది సీన్. జనసేనలోకి వెళ్తే సీటు గ్యారెంటీ. ఇప్పుడీ ఈక్వేషన్ ఏపీ పాలిటిక్స్‌లో తెగ ఇంట్రెస్టింగ్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతున్నవారికి జనసేన బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తోందట. ఈసారి పొత్తులో భాగంగా జనసేనకు గతంలో కంటే డబుల్, ట్రిపుల్ సీట్లు దక్కుతాయని ఆశావహులు లెక్కలేసుకుం టున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్ల సంఖ్య 269కి చేరితే జనసేనకు యాభై నుంచి డెబ్బై ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయనేది కొందరి అంచనా. ఇక లోక్‌సభ సీట్లు 38కి పెరిగితే..జనసేన పది దాకా లోక్‌సభ సీట్లలోపోటీ చేసే ఛాన్స్ ఉందనేది ఇంకో లెక్క. ఈ క్రమంలో ఇప్పటి నుంచే జనసేనలో చేరి జనంలోనూ, పవన్ దృష్టిలోనూ పడితే టికెట్ తమకే దక్కుతుందని..వన్స్ పార్టీ బీఫామ్ దక్కితే గెలుపు ఈజీ అవు తుందని మాస్టర్ ప్లాన్ వేసుకుంటున్నారట పలువురు నేతలు. జనసేన తలుపులు తెరిస్తే చాలు గాజు గ్లాస్‌లో టీ తాగేందుకు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారట పలువురు లీడర్లు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన నేతలు..జనసేనవైపు చూస్తున్నారట. అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల పెంపు జనసైనికులకు, జనసేన కు నయా జోష్ తెస్తుందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# స్మార్ట్‌ఫోన్లు, టీవీలు మరింత ప్రియం!



**4-8 శాతం వరకు పెరిగే అవకాశం**

**అధిక డిమాండ్‌తో మెమరీ చిప్‌ల ధరలు పెరగడమే కారణం**

న్యూఢిల్లీ, : వచ్చే రెండు నెలల్లో దేశంలో స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు, ల్యాప్‌టాప్‌ల ధరలు 4-8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో 21 శాతం పెరిగిన ధరలకు అదనంగా ఈ భారం పడనున్నది. కృత్రిమ మేధ(ఏఐ), అధిక-పనితీరు గల కంప్యూటింగ్ టెక్నాలజీలను వేగంగా స్వీకరిస్తున్న దరిమిలా మెమరీ చిప్‌లకు డిమాండు పెరగడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మార్కెట్ ట్రాకర్ కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ ప్రకారం మెమరీ చిప్ మార్కెట్ హైపర్-బుల్ దశకు చేరుకుంది. గత త్రైమాసికంలో 50 శాతం పెరిగిన మెమరీ చిప్‌ల ధరలు ఈ త్రైమాసికంలో మరో 40-50 శాతం పెరగవచ్చు. ఏప్రిల్-జూన్‌లో అదనంగా 20 శాతం పెరుగుతాయని అంచనా. ఈ పరిణామం ఇప్పటికే వివో, నథింగ్ వంటి స్మార్ట్‌ఫోన్ తయారీదారులపై ప్రభావం చూపుతున్నది. జనవరిలోనే ఈ కంపెనీలు తమ ఫోన్ల ధరలను రూ. 3,000-రూ. 5,000 వరకు పెంచాయి. కొన్ని కంపెనీల తయారీదారులు మెమరీ చిప్‌లను సంపాదించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కొడక్, థామ్సన్, బ్లాపంక్ట్ బ్రాండ్ల టీవీలను విక్రయించే సూపర్ ప్లాస్ట్రోనిక్స్ ఈ చిప్ కొరత కారణంగా తనకు వచ్చిన ఆర్డర్లలో కేవలం 10 శాతాన్ని మాత్రమే నెరవేర్చగలుగుతున్నది. గత నవంబర్‌లో 7 శాతం ధరలు పెంచామని, ఈనెలలో మరో 10 శాతం ధరలు పెంచుతామని, ఫిబ్రవరిలో మరో 4 శాతం పెంపు ఉంటుందని కంపెనీ సీఈవో నవనీత్ సింగ్ మార్వా తెలిపారు. రిటైల్ చెయిన్లు ఇప్పటికే ల్యాప్‌టాప్ ధరలను 5-8 శాతం పెంచగా, ధరల పెంపుపై ప్రధాన టెలివిజన్ బ్రాండ్లు ఆలోచన సాగిస్తున్నాయి. ఈ పెరుగుదల తక్షణ డిమాండుపై ప్రభావం చూపగలదని గ్రేట్ ఈస్టర్న్ రిటైల్ డైరెక్టర్ పుల్కిత్ బెయిడ్ తెలిపారు. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 3-21 శాతం పెరిగినట్లు ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) పేర్కొన్నది. రానున్న నెలల్లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 30 శాతం పెరిగే అవకాశం ఉందని 1.50 లక్షల స్టోర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐఎంఆర్ఏ వెల్లడించింది.

# పెట్రోల్, డీజిల్, ఎరువులపై యుద్ధ ప్రభావం

యుద్ధాల్లో స్పష్టమైన విజేతలు ఉండటం చాలా అరుదు. సామాన్య ప్రజలే తరచూ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లు, సరఫరా గొలుసులు అస్తవ్యస్థంగా మారడంతో, కొన్ని దేశాలు తీవ్ర ఆర్థిక పర్యవసనాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే ఇంతటి అనిశ్చితిలోనూ కొన్ని దేశాలు సరికొత్త వ్యూహాత్మక అవకాశాల కోసం చూస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆ ప్రాంతంలో ప్రతికూల పరిణామాలను కలిగిస్తోంది. గల్ఫ్ దేశాలను అస్థిరపరిచింది. మధ్య ప్రాచ్యంలోని వేలాది మంది ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ఇళ్లను విడిచి బయటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. చమురు ధరల పెరుగుదల, గల్ఫ్‌లో హార్మూజ్ జలసంధి వద్ద సముద్ర రవాణాకు కలుగుతున్న అంతరాయం వ్యాపారులకు, వినియోగదారులకు మరింత ఖర్చును పెంచుతోంది. ఇరాన్ రష్యాకు కీలకమైన మిత్రదేశం. అత్యంత ముఖ్యమైన సైనిక భాగస్వామి. సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడం, వెనెజ్వెలాలో నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత.. మాస్కోకు దౌత్యపరంగా ఎదురైన మరో ఎదురుదెబ్బ ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించడం. అయితే, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభం యుక్రెయిన్‌తో రష్యా తలపడుతోన్న యుద్ధానికి ప్రయోజనకరంగా మారవచ్చు. ఎందుకంటే, అమెరికా తన సైనిక బలగాలను మధ్య ప్రాచ్య సంక్షోభం వైపు మళ్లించవచ్చు." పేట్రియాట్ క్షిపణులు, ఇంటర్‌సెప్టార్లు తగ్గిపోవడం రష్యాకు ప్రయోజనకరంగా మారుతుంది. దీనివల్ల యుక్రెయిన్‌కు అందే ఆయుధాల సంఖ్య తగ్గిపోతుంది" అని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ నికోల్ గ్రాజేవ్‌స్కీ పర్షియన్‌కు చెప్పారు. తెహ్రాన్‌కు షాహెద్ డ్రోన్ల అవసరం పెరిగినందువల్ల యుక్రెయిన్‌లో మాస్కో సామర్థ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవచ్చని నిపుణులు అంటున్నారు."యుక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పుడు ఒక నిర్దిష్ట కాలం పాటు రక్షణ సహకారాల్లో భాగంగా రష్యా ఇరాన్‌పై ఆధారపడింది. అప్పుడు ఇరాన్ షాహెద్ డ్రోన్లను అందించింది. ముఖ్యంగా 2022-23ల్లో వీటి ప్రొడక్షన్ టెక్నాలజీని, ఈ డ్రోన్ల లైసెన్స్‌లను రష్యాకు అందించింది" అని అమెరికాలోని సెంటర్ ఫర్ నాన్-ప్రొలిఫరేషన్ స్టడీస్‌కు చెందిన యురేసియా డైరెక్టర్ హన్నా నోట్ తెలిపారు.'ఇప్పుడు యుక్రెయిన్‌లో యుద్ధం కొనసాగించడానికి రష్యాకు ఇరాన్ మద్దతు అవసరం లేని దశలో ఉంది. రష్యా సొంతంగా షాహెద్ డ్రోన్లను ఉత్పత్తి చేసుకోగలదు" అని తెలిపారు. ఇదే సమయంలో చమురు, గ్యాస్ సరఫరాలకు అత్యంత కీలక మార్గమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు ధరలు పెరిగాయి. ఇది యుక్రెయిన్ యుద్ధంతో తీవ్ర ఒత్తిడికి గురైన రష్యాకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది. రష్యా బడ్జెట్ ఎక్కువగా ఆ దేశ చమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అప్పట్లో బ్యారల్ చమురు ధర 59 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ముడి చమురు ధర గణనీయంగా పెరిగింది. ఒకానొక సమయంలో బ్యారల్ సుమారు 120 డాలర్లకు ఎగిసింది. గల్ఫ్‌లోని ప్రముఖ చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడంతో.. ప్రస్తుతం చైనా, భారత్ వంటి ముఖ్యమైన మార్కెట్లకు రష్యా మరింత ఎక్కువగా ఎగుమతి చేసే అవకాశం ఉంది."గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అమెరికా భారత్‌ను అడ్డుకుంది. కానీ, ప్రస్తుతం సంక్షోభంతో భారత్‌కు కాస్త ఉపశమనాన్ని కల్పిస్తూ.. మళ్లీ రష్యా చమురు కొనుగోలుకు అనుమతిచ్చింది. కనీసం వచ్చే నెల వరకు ఈ కొనుగోళ్లు కొనసాగవచ్చు ' అని గ్లోబల్ ఎనర్జీ, కమోడిటీ మార్కెట్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఆర్గస్ చీఫ్ ఎకనామిస్ట్ డేవిడ్ ఫైఫె చెప్పారు. ఈ సమస్యల నుంచి కొంత బయటపడేందుకు రష్యా చమురుపై ఆంక్షలను సడలించాలని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. ఇరాన్ యుద్ధం వల్ల చైనాపై పడే ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా చూడాల్సి ఉంది. చైనా ముడిచమురు దిగుమతుల్లో కేవలం 12 శాతం మాత్రమే ఇరాన్ నుంచి వస్తుందని సెంటర్ ఆన్ గ్లోబల్ ఎనర్జీ పాలసీ తెలిపింది. పైగా, చైనాలో కొన్ని నెలలకు సరిపడా చమురు సరఫరాలున్నాయి. ఆ తర్వాత తేలికగా రష్యా సాయాన్ని కూడా చైనా కోరుతుండొచ్చు. అయితే యుద్ధం వల్ల, చైనా "ఎగుమతుల ఆధారిత పరిశ్రమల రంగం" ప్రభావితం చెందవచ్చని ఫైఫె తెలిపారు. ప్రాపర్టీ ధరలు పడిపోవడం, దేశీయ వ్యయం తగ్గిపోవడంతో సతమతమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా పనిచేసేది, ఆ దేశ జీడీపీలో 20శాతం వాటా ఉన్న ఎగుమతులే. హార్మూజ్ జలసంధిలో సముద్ర రవాణాకు నెలకొన్న అంతరాయం చైనాకు అంత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ, చైనా ఉత్పత్తులు పశ్చిమానికి వెళ్లేందుకు అట్లాంటిక్ చేరుకోవడం క్లిష్టంగా మారవచ్చు. మరోవైపు, ఆసియా, యూరప్, ఆఫ్రికాలను కలిపే అరేబియన్ ద్వీపకల్పంలోని బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిలో కూడా ఇరాన్ అండదండలున్న హౌతీలు దాడులు చేస్తున్నారు." ఇరాన్‌పై యుద్ధంలో చైనాకు దౌత్య అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అమెరికాకు సమతూకంగా తనను తాను నిలబెట్టుకునేందుకు ఇది ప్రయత్నిస్తుంది" అని యూకే రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిలిప్ షెట్లర్ జోన్స్ చెప్పారు. మధ్య ప్రాచ్యంలోని చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడ్డ ఆగ్నేయాసియా దేశాలు ఈ యుద్ధంతో ఎక్కువగా ప్రభావితమవుతాయి. కొన్ని ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. వీలైనంత త్వరగా ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. వియత్నాంలో ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి డీజిల్ ధర 60 శాతం పెరిగింది. వీలైతే ప్రతి ఒక్కరూ ఇళ్ల నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది. మధ్య ప్రాచ్యం నుంచి ముడిచమురు దిగుమతులపైనే 95 శాతం ఆధారపడ్డ ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ సేవల్లో పనిచేసే వారు మినహాయించి ప్రభుత్వ రంగ ఉద్యోగులు ప్రస్తుతం వారానికి నాలుగు రోజులే పనిచేస్తున్నారు. పాకిస్తాన్‌లో కూడా ఇదే రకమైన ఆంక్షలను ప్రవేశపెట్టారు. వీలైనప్పుడల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలను జారీ చేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులన్నీ ఆన్‌లైన్‌లోకి మారాయి. యుద్ధభయంతో భారీ కొనుగోళ్ల కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో, కార్లకు రోజుకు 10 లీటర్లు, మోటార్‌సైకిళ్లకు కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇచ్చేలా పలు నిర్ణయాలను ప్రకటించింది.

# పాపం... బాబు..

**తిరుపతి,తెలంగాణ దిశ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా..రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని భావించారట చల్లా బాబు. ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా..ఆయన మెజారిటీని భారీగా తగ్గించారు చల్లా బాబు.

ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట. పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో..చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి..హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట. నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగనూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం..హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా..ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక వర్గానికి టార్గెట్‌గా మారి చల్లా బాబు పొలిటికల్ ట్రబుల్స్ ఫేస్ చేస్తున్నారట.

# స్పీడ్ పోస్టు సర్వీస్‌లో పెను మార్పులు




పోస్టాఫీసు స్పీడ్ పోస్టు సర్వీస్ లో పెను మార్పులు తీసుకొచ్చింది. సర్వీస్ ఛార్జీలను పెంచింది. డెలివరీ విధానంలో కూడా మార్పులు చేసింది. ఓటీపీ, ఎస్ఎంఎస్ ద్వారా డెలివరీ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనుంది. ఈ మార్పులు అక్టోబర్ 1నుంచి అమలులోకి రానున్నాయి. పోస్టల్ డిపార్ట్ మెంట్ 1986లో స్పీడ్ పోస్ట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. స్పీడ్ పోస్టు ద్వారా అందించే లెటర్లు, ఇతర సమాచారం పత్రాలును అందించడంలో కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టినట్లు పోస్టల శాఖ ప్రకటించింది. ప్రైవేట్ కొరియర్ కంపెనీలకు ధీటుగా పోస్టల్ డిపార్ట్ మెంట్ తన సేవలను అందిస్తోంది. అందులో భాగంగా స్పీడ్ పోస్ట్ టారిఫ్‌లను చివరిసారిగా 2012 లో సవరించారు. తాజాగా పెరుగుతున్న ఖర్చులు, నిర్వహన భారం నుంచి వెసులుబాటు పొందేందుకు కొత్తగా సర్వీస్ ఛార్జీలను సవరించింది. స్పీడ్ పోస్ట్ (పత్రాలు/పార్శిల్‌లు)

కోసం రిజిస్ట్రేషన్ అందుబాటులోకి తెచ్చారు. చిరునామాదారునికి లేదా వారి అధీకృత ప్రతినిధికి మాత్రమే డెలివరీ చేయనున్నారు. చిరునామాదారులు ఓటీపీని ధృవీకరించిన తర్వాత మాత్రమే స్పీడ్ పోస్టును డెలివరీ చేస్తారు. విద్యార్థులకు టారిఫ్‌పై10శాతం మినహాయింపు ఇవ్వనున్నారు. ఎస్ఎంఎస్ ద్వారా వినియోగదారులు డెలివరీ సంబంధిత సమాచారాన్ని చేరవేయనున్నారు. వినియోగదారులకు ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందించనున్నారు. రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌ను కూడా తెలుసుకోవచ్చు.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎలాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్ననటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.


# అనేక గందరగోళాల మధ్య అఖిల్ లెనిన్ రిలీజ్ డేట్ ఫిక్స్..






టాలీవుడ్‌లో భారీ చిత్రాల విడుదల తేదీలు వరుసగా మారుతూ ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక సినిమా వాయిదా పడితే మరో సినిమాపై ప్రభావం చూపుతూ ఇది చైన్ రియాక్షన్‌లా మారుతోంది. రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' చిత్రం మళ్లీ వాయిదా పడే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మొదట ఈ చిత్రాన్ని మార్చి 27న విడుదల చేయాలని భావించిన చిత్రబృందం, షూటింగ్ ఆలస్యం కారణంగా ఏప్రిల్ 30కి మార్చింది. అయితే ఇప్పుడు ఆ తేదీ కూడా సాధ్యం కాదనే అభిప్రాయం ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. 'పెద్ది' విడుదల తేదీపై స్పష్టత లేకపోవడం ఇతర సినిమాలపై కూడా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా అఖిల్ నటిస్తున్న 'లెనిన్' చిత్రం ఎక్కువగా ప్రభావితమైంది.మొదట 'పెద్ది' ఏప్రిల్ 30న విడుదల అవుతుందనే కారణంతో 'లెనిన్'ను వాయిదా వేశారు. అయితే పెద్ది మళ్లీ వాయిదా పడ్డా కూడా లెనిన్ ఆ డేట్‌కి వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు అఖిల్ బర్త్ డే సందర్భంగా మూవీ నుండి పోస్టర్ విడుదల చేస్తూ జూన్ 26న లెనిన్ రిలీజ్ కానుందంటూ ప్రకటించారు. దీంతో అక్కినేని అభిమానులు ఆ రోజు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ రోజు లెనిన్ నుండి ఏదైన టీజర్ వస్తుందేమోనని ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురు చూడగా, వారికి నిరాశే ఎదురైంది. లెనిన్ మూవీకి 'వినరో భాగ్యము విష్ణు కథ' ఫేం మురళీ కృష్ణ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నాడు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, సాంగ్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. శివాజీ కీలకపాత్రలో నటిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పీ, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. అఖిల్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ ఆ తర్వాత వచ్చిన హలోతో అంతగా అలరించలేకపోయాడు. ఇక ఆ తర్వాత మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్, మిస్టర్ మజ్ను, లాస్ట్‌గా ఏజెంట్ మూవీలో నటించారు. ఇప్పటివరకూ సరైన హిట్ పడలేదు.

# అనిల్ రావిపూడికి దిల్ రాజు బంపర్ ఆఫర్!





తన తదుపరి మల్టీస్టారర్ సినిమా హీరోయిన్ ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరదించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా తాను తెరకెక్కిస్తున్న చిత్రంలో కృతిశెట్టిని ఓ కథానాయికగా తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలకు స్పష్టత లభించినట్లయింది. ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరా బాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, అనిల్ రావిపూడిలో మంచి నటుడు ఉన్నాడని, అవకాశం వస్తే తానే హీరోగా పరిచయం చేస్తానని అన్నారు. దిల్ రాజు ఆఫర్‌పై అనిల్ రావిపూడి స్పందిస్తూ.. "దిల్ రాజు గారి ఆఫర్ బాగుంది. కానీ, ఇప్పట్లో నటించే ఆలోచన లేదు. ఆయన నిర్మాతగా ప్రదీప్ హీరోగా సినిమా తీస్తే నేను డైరెక్ట్ చేస్తాను" అని చమత్కరిం చారు. ఇదే వేదికపై తన కొత్త సినిమా హీరోయిన్‌పై స్పష్టత ఇచ్చారు. "మా సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికేచాలా రూమర్లు వచ్చాయి. వాటన్నింటికీ ఇప్పుడుచెక్ పెడుతు న్నా" అని తెలిపారు.

# సినిమా

## రణ్‌బీర్ 'రామాయణం' వీఎఫెక్స్‌పై ట్రోలింగ్..

# మౌనం వీడిన నిర్మాత



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమా వీఎఫెక్స్‌పై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలు, ట్రోలింగ్స్‌పై నిర్మాత నమిత్ మల్హోత్రా స్పందించారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న అభిప్రాయాలను గౌరవిస్తున్నామని, కచ్చితంగా మెరుగైన అవుట్‌పుట్‌తో ముందుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "కొన్ని రోజులుగా వస్తున్న స్పందన మమ్మల్ని మరింత ఉత్తేజపరిచింది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాల్లో నిలిచిన రాముడి కథ ఇది. అందరి అభిప్రాయాలను, సూచనలను మేము స్వీకరిస్తున్నాం. వేలాది మంది కళాకారులు ఈ సినిమా కోసం ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. అందరి అంచనాలకు తగ్గట్టుగా, ఉన్నత ప్రమాణాలతో సినిమాను అందిస్తాం" అని నమిత్ తన నోట్‌లో పేర్కొన్నారు. ఇటీవల 'రామాయణం' నుంచి రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ ఫస్ట్ లుక్‌కు సంబంధించిన కొన్ని విజువల్స్ బయటకు వచ్చాయి. అయితే, అందులోని వీఎఫెక్స్ నాణ్యత చాలా పేలవంగా ఉందని నెటిజన్లు తీవ్రంగా విమర్శించారు. ఏఐ టూల్స్ ఉపయోగించి గ్రాఫిక్స్ చేశారని, బడ్జెట్ లెక్కలు తప్పు చూపిస్తున్నారని ట్రోల్ చేశారు. ఈ నేపథ్యంలో నిర్మాత స్పందించారు.కాగా, ఈ సినిమా వీఎఫెక్స్ బాధ్యతలను నమిత్ మల్హోత్రాకు చెందిన ఆస్కార్ విన్నింగ్ సంస్థ డీఎన్‌ఈజీ (DNEG) చూడటం గమనార్హం. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే వంటి భారీ తారాగణం నటిస్తోంది. ఏ.ఆర్.రెహమాన్‌తో పాటు ఆస్కార్ విజేత హన్స్ జిమ్మెర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివర్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# సాయి దుర్గా తేజ్.. సెకండ్ ఇన్నింగ్స్‌లో అసలు తగ్గట్లేగా



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న హీరో సాయి దుర్గ తేజ్. ఒకప్పుడు పక్కా మాస్, కమర్షి యల్ సినిమాలతో అలరించిన ఈ సుప్రీం హీరో.. ఇప్పుడు కంప్లీట్ గా తన గేర్ మార్చేశాడు. ఒకప్పుడు సాయి ధరమ్ తేజ్ అంటే కేవ లం డాన్సులు, ఫైట్లు, పక్కా కమర్షియల్ ఫార్మాట్ సినిమాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. 'పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రమణ్యం ఫర్ సేల్' వంటి సినిమాలు ఆ కోవకు చెందినవే. అయితే, యాక్సిడెంట్ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తేజ్.. తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయం మనందరికీ స్పష్టంగా కనిపిస్తోంది, కేవలం బాక్సాఫీస్ లెక్కలే కాకుండా, కంటెంట్ ఉన్న సినిమాలకే ఆయన ఓటు వేస్తున్నాడు. దీనికి నిదర్శనమే 'రిపబ్లిక్' సినిమా. ఒక సోషల్ డ్రామాతో తనలోని సీరియస్ నటుడిని పరిచ యం చేసిన తేజ్.. ఆ తర్వాత 'విరూపాక్ష'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఈ చిత్రం సాయి దుర్గ తేజ్ కెరీర్ లోనే ఒక మైలు రాయిగా నిలిచిపోయింది. మిస్టిక్ థ్రిల్లర్ జోనర్ లో వచ్చిన ఈ మూవీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చింది. కేవలం మాస్ మసాలా ఎలిమెంట్స్ ను నమ్ముకోకుండా.. కథను, స్క్రీన్ ప్లేని నమ్ముకుంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని ఈ సినిమా నిరూపిం చింది. ఈ విజయం ఇచ్చిన ఊపుతోనే తేజ్ తన తదుపరి చిత్రాలను కూడా చాలా జాగ్రత్తగా ఎంచుకుంటున్నాడు. ప్రస్తుతం సాయి దుర్గ తేజ్ నటిస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'సంబరాల యేటి గట్టు'. ఈ సినిమా టైటిల్ వినగానే ఇదొక పీరియాడిక్ డ్రామా అని అర్థమవు తోంది. ఇక్కడ మరో విశేషం ఏంటంటే.. ఈ చిత్ర దర్శకుడు రోహిత్ ఒక కొత్తవాడు. కథ మీద నమ్మకంతో, దర్శకుడు కొత్తవాడైనా పాతవా డైనా సంబంధం లేకుండా అవకాశమిస్తూ ముందుకు సాగుతున్నాడు తేజ్. అంతేకాకుండా, తన పేరులో తన తల్లి పేరును కూడా జోడించి ఒక ఎమోషనల్ బాండింగ్‌ను చాటుకున్నాడు. తాజాగా మరో అదిరిపోయే అప్డేట్ తో తేజ్ ఫ్యాన్స్ ను సర్ ప్రైజ్ చేశాడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై ఒక భారీ మిస్టిక్ థ్రిల్లర్‌ను అనౌన్స్ చేశాడు. 'క' చిత్రంతో తన టాలెంట్ ఏంటో నిరూపించుకున్న దర్శకు లు సుజిత్, సందీప్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. యుగాలుగా బయటకు రాని రహస్యాలు.. ఊహకందని శక్తులు అనే క్యాప్షన్ తో వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో విపరీత మైన క్యూరియాసిటీని పెంచేసింది. ఈ సినిమాతో తేజ్ మళ్ళీ మిస్టిక్ జోనర్ లో మరో వండర్ క్రియేట్ చేస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ లో విజువల్స్, టెక్నికల్ వాల్యూస్ కూడా చాలా హై రేంజ్ లో ఉండబోతున్నట్లు సమాచారం. మొత్తానికి మెగా మేనల్లుడు మాస్ రూట్ నుంచి మారి కొత్త జోనర్ వైపు వేగంగా అడుగులు వేస్తున్నాడు. కేవలం హిట్లే కాదు, తెలుగు సినిమా స్థాయిని పెంచే కథలను ఎంచుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయం.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215